Regd No. :H.634 Andhra Janatha Hyderabad పేజీలు: 7 నయాపైసలు

DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD
NEWS PAPER RECORDS
FILE COPY

పైలట్ మరియు స్వాన్ పెన్నులకు
పెన్ కార్నర్
బ్యాంక్ స్ట్రీట్ (సుల్తాన్ బజార్) హైదరాబాద్
అన్ని విధములైన రిపేర్లు చేయబడును
బంగారు పాళీలకు తిరిగి పాయింటు వేయడం
మా ప్రత్యేకత
(Khan & Sons)

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

తప్పులు లేని చక్కని అచ్చుతో
కళ కళ లాడే రంగుల బొమ్మలతో
బమ్మెర పోతనామాత్య ప్రణీతమైన
శ్రీమదాంధ్ర భాగవతము
శ్రీ కొల్లపల్లి అనంతకృష్ణశర్మ వివృతము
ఒకే సంపుటము 12-00 రెండు సంపుటములు 15-00
రాయలు అండ్ కో; కడప, మద్రాసు.

సంపుటి 5 హైదరాబాద్, శుక్రవారం 11-9-1959 సంచిక 77

అతిక్రమణకు ముందున్న స్థితి ఆధారంగా సరిహద్దు పరిష్కారం

మాక్ మోహన్ రేఖ విషయంలో స్వల్ప సర్దుబాట్లకు మాత్రమే అవకాశం కలదని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

సరిహద్దు వివాదాలపై భారత దేశం తన వైఖరిని అంటిపెట్టుకొని, దృఢంగా ఉంటూనే చైనాతో శాంతియుతంగా పరిష్కారం రుదుర్చుకోటానికి ప్రయత్నిస్తుందని ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు.

భారత, చైనా వివాదంపై రాజ్యసభలో జరిగిన మూడు గంటల చర్చ మధ్యలో జోక్యం కలుగజేసుకొని ప్రధాని నెహ్రూ మాక్ మోహన్ రేఖ విషయంలో అక్కడక్కడ కొన్ని స్వల్ప సర్దుబాట్లకు అంగీకరించినప్పటికీ ఇటీవలి అతిక్రమణ చర్యలకు ముందు పరిస్థితిని ఆధారంగా చేసుకొనేటందుకు కుదుర్చుకోవటం జరుగుతుందని ప్రధాని స్పష్టీకరించారు.

చైనా వైఖరిని గురించి ప్రధాని విచారం ఉట్టిపడేకంఠస్వరంతో ప్రసంగించారు. "మొత్తంమీద భారత దేశం స్నేహానికి వారు (చైనా వారు) అట్టే విలువ నివ్వలేదు" అని కూడా ఒక సందర్భంలో అన్నారు.

మాక్ మోహన్ రేఖను ఇంచుమించు పూర్తిగా తిరస్కరిస్తూ, భారత దేశాన్ని సందర్శించిన సమయంలో ఇచ్చిన హామీలను భంగపరుస్తూ చైనా ప్రధాని ఇటీవల పంపిన లేఖ భారత దేశానికి తీవ్ర ఆందోళనను కల్గిస్తున్నదని ఆయనఅన్నారు. మాక్ మోహన్ రేఖను గుర్తిస్తామని చౌ ఎన్ లై తామే స్వయంగా అన్నారని ప్రధాని వెల్లడించారు. ఆ విషయాన్ని గట్టిగా తేల్చుకోటానికే తాము మాటల సందర్భంలో మూడుసార్లు ఆలేఖగురించి ప్రస్తావించి హామీలు పొందినట్టు ఆయన చెప్పారు. చర్చలు ముగిసిన వెంటనే ఆ హామీలను వ్యంగ్యంగా ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ అది చైనా వారి ఉత్తరపరంగా మారిందని, దాని అండన ఎన్ని పాపాలనైనా దాచుకోవచ్చునని వారు అనుకొంటున్నట్టు ఉన్నారని ప్రధాని అన్నారు.

తర్వాత ఆయన ఎంతో మర్యాదగా, ఇలా ప్రశ్నించారు: "చైనా ఇంత పెద్ద రాజ్యంగా ఎలా వృద్ధిచెందినది? అది బ్రహ్మదేవుని తలలోనుంచి పుట్టినదా? అది గొప్ప దేశంగా ఎలా మారింది? ఎలా వృద్ధి చెందింది? గత యుగాలలో దేశప్రజల శక్తి సామర్థ్యాల ఫలితంగా, ఆ దేశవీరుల భుజ బలం కారణంగానే. వేరొక విధంగా చెప్పాలంటే చైనీస్ సామ్రాజ్యవాదం వల్లనే నవాలి."

తాము చెబుతున్నది భూతకాలపు చైనాదేశం గురించి కాని, ఆధునిక,

(మిగతా 4వ పేజీలో)

సీలేరు ప్రాజెక్టు నిర్మాణానికి ఒరిస్సా అంగీకారం

ఒప్పందం కుదిరినట్టు శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

("ఆంధ్రజనత" విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ఎగువ సీలేరు జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టును సరాసరి నిర్మించటానికి వీలుగా ఆంధ్ర, ఒరిస్సా ముఖ్యమంత్రుల మధ్య ఢిల్లీలో గత సోమవారం నాడు ఒప్పందం కుదిరినది.

అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొని ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు నేడు విలేఖరుల గోష్ఠిలో ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టు నుంచి లభించే 1,20,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి క్రొత్తగూడెంలో నిర్మించదల్చుకున్న ఎరువుల ఫ్యాక్టరీ అవసరాలను చాలా వరకు తీర్చగలదని ముఖ్య మంత్రి అన్నారు. ఎరువుల ఫ్యాక్టరీకి దాదాపు 50 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అవసరం. ఎగువ సీలేరు ప్రాజెక్టు ధర్మమా అని ఒక పెద్దసమస్య తీరిపోతుందనీ, లేక పోతే 8 కోట్ల రూపాయల ఖర్చుతో ఫ్యాక్టరీ నిమిత్తం ఒక థెర్మల్ స్టేషన్ కట్టవలసి వస్తుందనీ ఆయన అన్నారు.

ఈ ఒప్పందాన్ని కుదర్చటంలో ప్లానింగ్ కమిషన్ సభ్యుడు, మాజీ ఆంధ్ర గవర్నర్ అయిన శ్రీ పి.ఎమ్. త్రివేదీ చాలా ప్రముఖమైన పాత్ర వహించారని ముఖ్య మంత్రి అన్నారు.

ఎగువ సీలేరు వద్ద ఆనకట్టపై షట్టర్లు నిర్మించే సమస్య కేంద్ర జల, విద్యుత్ సంఘానికి వదిలి పెట్ట బడినది. ఆనకట్టపైన 20 అడుగుల షట్టర్లను లేవనెత్తటానికి లోగడ ఉద్దేశించ బడిందనీ, అయితే ఒరిస్సా ప్రభుత్వం అభ్యంతరాల దృష్ట్యా దాన్ని వదులుకోవచ్చునని ముఖ్య మంత్రి సూచించారు.

ప్రాజెక్టు నిర్మాణానికయే మొత్తం ఖర్చు రమారమి 6 కోట్ల రూపాయలు. దీనికిగాను ఈ యేడాది బడ్జెట్‌లో కోటి రూపాయలు కేటాయించ బడ్డాయి.

ఇదే మాదిరి వంశధార మొదలైన ఇతర ప్రాజెక్టుల విషయంలో కూడా ఒరిస్సా ప్రభుత్వంతో అంగీకారం కుదరగలదనిఆశిస్తున్నానని, వాటి విషయాన్ని మాట్లాడటానికిగాను అవసరం అయినప్పుడు తాను ఒరిస్సా వెళ్లవచ్చునని ముఖ్య మంత్రి అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు

తృతీయ ప్రణాళికలో తప్పనిసరి

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10

శ్రీశైలం ప్రాజెక్టు తృతీయ ప్రణాళికలో తప్పనిసరిగా చేర్చ బడుతుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ విలేఖరులతో అన్నారు. రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఇటీవల తనకి వ్రాసిన లేఖలో ప్రాజెక్టు త్వరగానే మంజూరు చేయబడుతుందని ఆశాభావాన్ని వెల్లడించినట్టు ముఖ్యమంత్రి అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు

ఢిల్లీలో ముఖ్యమంత్రి కృషి ఫలించినట్టే

("ఆంధ్రజనత" విలేఖరి)

హైద్రాబాద్, సెప్టెంబర్ 10

పోచంపాడు ప్రాజెక్టు, కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం నిమిత్తం అవసరమయే పెట్టుబడిని సమకూర్చుకోవటానికి గాను హైద్రాబాద్ విభజనసందర్భంగా తెలంగాణాప్రాంతానికి సంక్రమించిన సెక్యూరిటీలను అమ్మివేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించుకున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ విలేఖరులతో అన్నారు.

దాని మూలంగా వచ్చిన డబ్బు తెలంగాణా ప్రాంతంలోనే ఖర్చు పెట్ట బడుతుందికనుక తెలంగాణా ప్రాంతీయ సంఘం అందుకు అభ్యంతరం చెప్పదని ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. పైగా ఈ సెక్యూరిటీల మీద వస్తున్న వడ్డీ రెండున్నర శాతం మాత్రమే కేంద్ర రుణాలమీద చెల్లించే వడ్డీకి ఎంతో తక్కువ. కాబట్టి వాటిని అమ్మివేసి పోచంపాడు ప్రాజెక్టు, ఎరువుల ఫ్యాక్టరీ నిమిత్తం పెట్టుబడి పెట్టినట్టయితే

(మిగతా 4వ పేజీలో)

మాజీ కాంగ్రెస్ వాదులకు ముఖ్య మంత్రి ఆహ్వానం

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ఒక సందర్భంలో ఏదో ఉద్రేకం వచ్చి కాంగ్రెస్ నుంచి వెళ్ళిపోయినవారు పార్టీ విధానాలపట్ల వారికి ఇంకా విశ్వాసం ఉన్న పక్షంలో తిరిగి మాతృ సంస్థలోకి రావాలని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు అటువంటి వారందర్నీ ఆహ్వానించారు.

సోషలిస్టు, డెమోక్రటిక్ పార్టీ రేపో మాపో చీలిపోయేటట్టుగా ఉండటం, కొందరు స్వతంత్ర పార్టీలో చేరటానికి ప్రయత్నిస్తుండటం వాటిని దృష్టిలో ఉంచుకొని ముఖ్య మంత్రి పై విధంగా అన్నారు.

కాంగ్రెస్ కేవలం ఎవరో కొందరిదే కాదు. అందులో ప్రవేశించటానికి అందరికీ హక్కు ఉన్నదని ముఖ్య మంత్రి అన్నారు.

చక్కెర ధర పెరుగుదలకు కారణాలు

ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రజనత విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10

దక్షిణ రాష్ట్రాలలో చక్కెర కొరతపడి ధరలు బాగా పెరిగి పోవటమే ఆంధ్ర ప్రదేశ్‌లో చక్కెర ధర పెరిగిపోవటానికి కారణం అని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు అన్నారు.

రాష్ట్రం నుంచి సరుకు బైటికి పోకుండా నిషేధం అన్నది లేనందువల్ల రాష్ట్ర ప్రజల వినియోగం కోసమై నిజామ్ చక్కెర ఫ్యాక్టరీ విడుదల చేస్తున్న సరుకు ఇరుగుపొరుగు రాష్ట్రాలకు పోతున్నదనీ, చక్కెర కొరతపడి ధరలు పెరిగిపోవటానికి ఇది కూడా ఒక కారణం అనీ ఆయన అన్నారు.

మంత్రుల పర్యటనల ఖర్చు

(ఆంధ్రజనత విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10

మంత్రుల పర్యటనలు మొదలైన వాటిక్రింద జరిగే ఖర్చును తగ్గించటానికి రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు నేడు విలేఖరులతో అన్నారు.

మంత్రుల పర్యటనల మూలంగా జిల్లాలలోని అధికారుల పనికి ఇబ్బంది తగలకూడదని ప్రధాని నెహ్రూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రులకు పంపిన సర్క్యులర్‌ను ఆయన దృష్టికితేగా మంత్రుల పర్యటన సమయంలో అధికారులు తమ ముఖ్యమైన పనిని వదిలి పెట్టివారిని అనుసరించడం జరుగ కూడదనీ, అనవసరమైన లాంఛనాలు ఏవైనా ఉంటే వాటిని తొలగించటానికి ప్రయత్నిస్తామనీ ముఖ్యమంత్రి అన్నారు.

"ప్రత్యేక తెలంగాణా నినాదం నిరర్థకం"

— శ్రీ సంజీవరెడ్డి

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నినాదాన్ని ఇప్పుడు ఎవరైనా తిరిగి లేవనెత్తటం జరిగితే అది శుద్ధ "నిరర్థకమైన నినాదం కొత్తుంటుంది", ప్రజలు దాన్ని ఎంతమాత్రం బలపర్చరనీ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

పై విషయాన్ని గూర్చి శ్రీ ఎమ్. చెన్నారెడ్డి ఇటీవల ఒక విద్యార్థుల సభలో వెల్లడించిన అభిప్రాయాలను విలేఖరులు తన దృష్టికి తెచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు

తెలంగాణా ప్రాంతంపట్ల పక్షపాతాన్ని ప్రదర్శించటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని తిరిగిలేవనెత్తటానికి(బొంబాయి సమస్య పునః పరిశీలన దృష్ట్యా) అవకాశం కల్పిస్తున్నదని శ్రీ చెన్నారెడ్డి ఆ సభలో అన్నారు.

అటువంటి అభిప్రాయాలను దృష్టిలోకి తీసుకోరాదనీ, నామట్టుకు నేనైతే దాన్ని ఒక "వ్యర్థ నినాదం"గా భావిస్తానని అన్నారు ముఖ్యమంత్రి. ఆంధ్రప్రదేశ్ అవతరించిన తర్వాత తమ ప్రాంతం ఎంత బ్రహ్మాండంగా అభివృద్ధి జరిగినదీ తెలంగాణా ప్రజలకు తెలుసు. రజాకార్ల కాలంలోను, ఆతర్వాత రోజుల్లోను ఎటువంటి ఇబ్బందులు పడినదీ కూడా వారికి తెలుసు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి, తదితర అభివృద్ధి పథకాలు అనేకం వెను

(మిగతా 4వ పేజీలో)



నేడే ఆచార్య వినోబా భావే జన్మదినోత్సవం

భాక్రా ప్రమాదం పట్ల ఆందోళన అనవసరం

లోక్ సభలో ఇరిగేషన్, పవర్ మంత్రి హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

భాక్రా డామ్‌లో హోయిస్ట్ ఛేంబర్‌కు ఇటీవల సంభవించిన ప్రమాదాన్ని పురస్కరించుకొని ఆందోళన చెంద వలసిన అవసరం కాని, నిరాశపడవలసిన అవసరంకాని ఎంతమాత్రం లేదని కేంద్ర ఇరిగేషన్, పవర్ మంత్రి శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీం నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

భాక్రా ప్రమాదంపై సభలో జరుగుతున్న రెండున్నర గంటల చర్చ మధ్యలో జోక్యం కలుగ జేసుకొని మంత్రి పరిస్థితిని ఎదుర్కొనటానికి తగు చర్యలన్నీ గైకొన బడినాయని అన్నారు.

అమెరికన్ నిపుణుడు, ప్రాజెక్టు సలహాదారు అయిన శ్రీ హెచ్. ఎల్. స్లోకమ్‌కు, భారత ఇంజనీర్లకు మధ్య అభిప్రాయ భేదాలున్నాయన్న వార్త గురించి ప్రస్తావిస్తూ అంత తీవ్రమైన అభిప్రాయభేదాలేవీ లేవని అన్నారు భాక్రా బోర్డు ఇటీవల తీసుకొన్న నిర్ణయం శ్రీ స్లోకమ్‌కు పూర్తిగా తృప్తి కలిగించినదని ఆయన అన్నారు.

విచారణ కమిటీలో కొందరు జడ్జీలను, ప్రజా నాయకులను చేర్చటానికి వీలుగా పునర్నిర్మించాలని సభ్యులు చేసిన సలహాను ఆయన త్రోసి పేశారు

నేటి చర్చలో పాల్గొన్న సభ్యులలో చాలా మంది పంజాబ్ వారే ఉన్నారు.

రిపబ్లికన్ సభ్యుడు శ్రీ బి. సి. కాంబ్లే ఇరిగేషన్, పవర్ మంత్రి, భాక్రా సలహా దారుల బోర్డు, కంట్రోలు బోర్డు అధ్యక్షులు రాజీనామాలు చేయాలని కోరారు.

నాషిర్ బరూచా (స్వతంత్ర) పాడు సళుకు ఉపయోగించినందునే ప్రమాదం జరిగిందని అన్నారు.

డాక్టర్ అచ్చమాంబ (కాంగ్రెస్): ఈ ప్రమాదాన్ని పురస్కరించుకొని సభ్యులు అంతగా ఆందోళన చెంద వలసిన అవసరం లేదు.

ఆహార మండలాల విషయంలో ఒకే మాదిరి విధానం

ముఖ్య మంత్రి ఉద్ఘాటన

(ఆంధ్రజనత విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ఆహార మండలాలకు సంబంధించి దేశం అంతటా ఒకే మాదిరి విధానాన్ని అమలు పర్చటం మంచిదని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ విలేఖరులతో అన్నారు.

ప్రస్తుతం ఉన్న మండలాల ఏర్పాటుకు బదులు, అంటే మిగులు రాష్ట్రాలను తరుగు రాష్ట్రాలతో జోడించటం లేక మిగులు రాష్ట్రాలకు, తరుగు రాష్ట్రాలకు విడివిడిగా ప్రత్యేక మండలాలను ఏర్పాటు చేయటం వాటికి బదులు దేశం అంతటికీ ఒకే మాదిరి విధానాన్ని అమలు పర్చటం చాలా అవసరం అని అభివృద్ధి మండలి వారికి నచ్చ చెప్పటానికి ప్రయత్నించానని ముఖ్య మంత్రి అన్నారు.

ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలు రెండూ కూడా మిగులు రాష్ట్రాలైనప్పటికీ ఒక దాన్ని (ఆంధ్ర రాష్ట్రం) తరుగు రాష్ట్రాలతో జేర్చి, మరొక దాన్ని విడిగా ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయటం జరిగినది.

"ఆహార మంత్రితో ప్రత్యేకం జరిపిన సంభాషణల్లో నావాదాన్ని స్పష్టంగా ఆయనకి వివరించాను" అన్నారు ముఖ్య మంత్రి. ఎలాగైనా విషయం చాలా ప్రధానమైనది కనుక కొత్త ఆహార మంత్రి ఒక నిర్ణయానికి రావటానికి వ్యవధి అవసరం అని ఆయన అన్నారు.

రాష్ట్రానికి విడిగా ఆహార మండలాన్ని ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరుతున్నది.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, సెప్టెంబర్ 10	
నేటి ప్రారంభ ధర	32 43
నేటి ముగింపు ధర	32.43

చౌ ఎన్ లై ధోరణి ఆందోళనకరంగా ఉన్నదని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

సరిహద్దు వివాదాలపై భారత దేశం తన వైఖరిని అంటిపెట్టుకొని, దృఢంగా ఉంటూనే చైనాతో శాంతియుతంగా పరిష్కారం రుదుర్చుకోటానికి ప్రయత్నిస్తుందని ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు.

భారత, చైనా వివాదంపై రాజ్యసభలో జరిగిన మూడు గంటల చర్చ మధ్యలో జోక్యం కలుగజేసుకొని ప్రధాని నెహ్రూ మాక్ మోహన్ రేఖ విషయంలో అక్కడక్కడ కొన్ని స్వల్ప సర్దుబాట్లకు అంగీకరించినప్పటికీ ఇటీవలి అతిక్రమణ చర్యలకు ముందు పరిస్థితిని ఆధారంగా చేసుకొనేటందుకు కుదుర్చుకోవటం జరుగుతుందని ప్రధాని స్పష్టీకరించారు.

చైనా వైఖరిని గురించి ప్రధాని విచారం ఉట్టిపడేకంఠస్వరంతో ప్రసంగించారు. "మొత్తంమీద భారత దేశం స్నేహానికి వారు (చైనా వారు) అట్టే విలువ నివ్వలేదు" అని కూడా ఒక సందర్భంలో అన్నారు.

మాక్ మోహన్ రేఖను ఇంచుమించు పూర్తిగా తిరస్కరిస్తూ, భారత దేశాన్ని సందర్శించిన సమయంలో ఇచ్చిన హామీలను భంగపరుస్తూ చైనా ప్రధాని ఇటీవల పంపిన లేఖ భారత దేశానికి తీవ్ర ఆందోళనను కల్గిస్తున్నదని ఆయనఅన్నారు. మాక్ మోహన్ రేఖను గుర్తిస్తామని చౌ ఎన్ లై తామే స్వయంగా అన్నారని ప్రధాని వెల్లడించారు. ఆ విషయాన్ని గట్టిగా తేల్చుకోటానికే తాము మాటల సందర్భంలో మూడుసార్లు ఆలేఖగురించి ప్రస్తావించి హామీలు పొందినట్టు ఆయన చెప్పారు. చర్చలు ముగిసిన వెంటనే ఆ హామీలను తాము రికార్డుకూడా చేసి పెట్టినట్టు తెలిపారు.

క్రమంగా చైనా వైఖరి మారుతూ వచ్చిందని ఆయన అన్నారు. అలాజరగటం మాకు ఆందోళన కలిగించిన మాట ముమ్మాటికీ నిజం. తాము ఆందోళన చెందేది ఫలితాల గురించి కాదని, ఒకరి మాటలలో, హామీలలో ఇంకొకరికి విశ్వాసం లేకుండా పోతున్నది గదా అనేదే ఆందోళన అని ఆయన అన్నారు.

భారత-చైనా సరిహద్దు వివాదాలను పురస్కరించుకొని చైనావారు "సామ్రాజ్య వాదం" అనే పదాన్ని పదేపదే ఉపయోగించటాన్ని గురించి వ్యంగ్యంగా ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ అది చైనా వారి ఉత్తరపరంగా మారిందని, దాని అండన ఎన్ని పాపాలనైనా దాచుకోవచ్చునని వారు అనుకొంటున్నట్టు ఉన్నారని ప్రధాని అన్నారు.

తర్వాత ఆయన ఎంతో మర్యాదగా, ఇలా ప్రశ్నించారు: "చైనా ఇంత పెద్ద రాజ్యంగా ఎలా వృద్ధిచెందినది? అది బ్రహ్మదేవుని తలలోనుంచి పుట్టినదా? అది గొప్ప దేశంగా ఎలా మారింది? ఎలా వృద్ధి చెందింది? గత యుగాలలో దేశప్రజల శక్తి సామర్థ్యాల ఫలితంగా, ఆ దేశవీరుల భుజ బలం కారణంగానే. వేరొక విధంగా చెప్పాలంటే చైనీస్ సామ్రాజ్యవాదం వల్లనే నవాలి."

తాము చెబుతున్నది భూతకాలపు చైనాదేశం గురించి కాని, ఆధునిక,

(మిగతా 4వ పేజీలో)

సాటిలేని అతిశయోక్తి!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

సముద్ర మార్గంగాకూడా భారత దేశం చైనాపై దురాక్రమణ జరిపిన దని ఆరోపించబడినట్టు ప్రధాని నెహ్రూ నేడు వెల్లడించారు.

భారత, చైనా సరిహద్దు వివాదంపై రాజ్యసభలో జరిగిన చర్చలో జోక్యం చేసుకొని ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ చైనాభూభాగంపై భారత దేశం భూమార్గంగాను, విమానాల ద్వారాను దురాక్రమణ జరిపిన స్థలాల జాబితానొకదానిని చైనా ప్రధాని ఇటీవల తమకు పంపిన లేఖలో చేర్చారని తెలిపారు. ఉభయ దేశాలమధ్య సముద్రం లేదు. లేని పక్షంలో మనం సముద్రమార్గంద్వారా కూడా దురాక్రమణజరిపామని వారు ఆరోపించేవారు. నిజానికి మన నౌక ఒకటి చైనా ప్రాంతీయ జలాలలోకి ప్రవేశించినదని మనకు ఆక్షేపణలు కూడా తెలిపారు. (ఆ నౌక హాంకాంగ్‌నుంచి ఎక్కడికో పోతున్నది.) అంటే సముద్రాన్ని కూడా వదలలేదన్నమాట అని ప్రధాని అన్నారు.

దాదాపు 300 కోట్లు

రాష్ట్ర తృతీయ ప్రణాళిక ప్రమాణం

హైదరాబాద్, సెప్టెంబర్ 10

రాష్ట్ర తృతీయ ప్రణాళిక ప్రమాణం 275 కోట్లు, 300 కోట్ల రూపాయల మధ్యలో ఉంటుందని ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు నేడు ఇక్కడ భద్రుకా కళాశాలలో జరిగిన సభలో అన్నారు.

తృతీయ ప్రణాళిక పథకాల నిమిత్తం అయే మొత్తం ఖర్చులో కేంద్రం మూడింట రెండు వంతులు భరించిన పక్షాన రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్ట వలసి వస్తుందని ఆయన అన్నారు.

మంగోలియా ప్రధానికి ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

మూడు రోజుల పర్యటనపై మంగోలియన్ రిపబ్లిక్ ప్రధాని యుమ్‌జగిన్ సెడెన్‌బాల్ నేడు న్యూఢిల్లికి వచ్చినప్పుడు ఆయనకు ఘనస్వాగత మివ్వబడింది.

శ్రీ సెడెన్‌బాల్ విమానంలో నుంచి దిగగానే ప్రధాని నెహ్రూ వెళ్లి ఆయనకు స్వాగతం చెప్పారు. తర్వాత సెడెన్‌బాల్ గౌరవ సైనిక వందనం స్వీకరించారు.

సెడెన్‌బాల్‌కు స్వాగతం చెబుతూ ప్రధాని నెహ్రూ ఉభయ దేశాల మధ్య చిరకాలంగా స్నేహ సంబంధాలు కొనసాగివస్తున్నాయని, ఈ సంబంధాలు దురాక్రమణ చర్యలవల్ల కాని, ఒత్తిడి వల్లకాని పర్వడినవి కావని, స్నేహ, సాంస్కృతిక సంబంధాల వల్ల ఏర్పడినవని అన్నారు. తమకు ఘనస్వాగత మిచ్చినందుకు సెడెన్‌బాల్ కృతజ్ఞత లర్పించారు.

ఆర్.టి.సి. సిబ్బందికి హెచ్చు జీతభత్యాలు

ఒప్పందం కుదిరిన ఫలితంగా సమ్మె సంకల్పం విరమణ

హైదరాబాద్, సెప్టెంబర్ 10

వేతనాల హెచ్చింపుతోపాటు సంఘం కోర్కెలలో ప్రధానమైనవన్నీ అంగీకరించబడినందున ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉద్యోగులు తమ సమ్మె సంకల్పాన్ని విరమించారు.

సుమారు 8 వేల మంది ఆర్.టి.సి. ఉద్యోగులు తమ కోర్కెలను అంగీకరింపజేయటానికి ఒకరోజు నిరసన సమ్మె జరుపుతామని గత ఆగస్టు నెలలో నోటీసు ఇచ్చారు. ఈ నోటీసును పురస్కరించుకొని కన్సీలియేషన్ ఆఫీసర్ రాజీ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ ప్రయత్నాలు ఫలించి ఒప్పందం కుదిరినందున ఉద్యోగులు సమ్మె నోటీసును ఉపసంహరించుకున్నారు.

కార్పొరేషన్ అధికారులు కొత్త స్కేళ్లలో ఉన్న నాల్గవ తరగతి ఉద్యోగులకు (నగరంలో వారు ప్రస్తుతం 44, 45, 53 రూపాయల జీతం పొందు

(మిగతా 4వ పేజీలో)

పండిట్ పంత్ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

కేంద్ర హోం మంత్రి పండిట్ పంత్‌కు నేటితో 72 సంవత్సరాలు నిండి 73వ సంవత్సరం వచ్చింది.

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ తదితరులు అనేక మంది నేటి ఉదయం ఆయన ఇంటికి వెళ్లి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బడిపిల్లలు వచ్చి ఆయన మీదపూలదండలు వేశారు.

వికారినామ సంవత్సరం
శుక్రవారం, సెప్టెంబర్ 11, 1959
భాద్రపద శుద్ధ నవమి
నవమి మ॥ 1-51
మూల మ॥ 3-56
వ మ॥ 2-21 తె॥ వ. రా॥ 12-59 మొ॥

ఆంధ్రజనత

లిమిటెడ్ నంబరు: 4950

శుక్రవారం, సెప్టెంబర్ 11, 1959

నాగార్జున సాగర్ ప్రాజెక్టు

నాగార్జున సాగర్ ఎడమ వైపు కాల్వ సొరంగం ప్రత్యేకం పనికి గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభోత్సవం చేయటంతో బృహత్తరమైన ఈ ప్రాజెక్టు నిర్మాణం మరొక ముఖ్య ఘట్టం చేరుకున్నదని చెప్పవచ్చు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఉత్తమోత్తమమైన కృషి అని శ్రీ సచార్ అన్నారు. ఇందులో అతిశయోక్తి లేదు. 122 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ దలచిన ఈ ప్రాజెక్టు పూర్తి అయినట్లయితే, సౌభాగ్యవంతమైన ఒక నూతన నాగ్యాయం ప్రారంభం కాగల దనటంలో కూడా సందేహం లేదు. ముఖ్యంగా తెలంగాణాను సస్యశ్యామలం చెయ్యటానికి ఇది చాలా దోహదం చేస్తుంది. ప్రాజెక్టు వల్ల మొత్తం 84.5 లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది. దీనిఫలితంగా యేటా దాదాపు 150 కోట్ల రూపాయల విలువైన ఆహారధాన్యాల ఉత్పత్తి జరుగుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించి నట్లయితే, మొత్తం దేశానికి మహోపకారం చేసినట్లే కాగలదు. ప్రస్తుత ఆహార పరిస్థితి దృష్ట్యాను, జనాభా పెరుగుదల దృష్ట్యాను, నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టుల ప్రాముఖ్యత గురించి నొక్కి చెప్ప వలసిన పని లేదు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎంత బ్రహ్మాండమైనదో, దానిని నిర్మించటానికి ఇంజనీర్లు అనుసరిస్తున్న పద్ధతులు కూడా అంత ప్రశంసనీయంగా ఉన్నవి. సాధ్యమైనంత ఎక్కువగా మానవ బలగాన్ని వినియోగించి, తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారానికి దోహదం చేసే ఉద్దేశంతో, ఈ ప్రాజెక్టులో యంత్రాలను చాలా తక్కువగా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం నాగార్జున సాగర్, పద్ద 70 వేల మందికి పనికల్పించారు. మరియే యితర ప్రాజెక్టులోను ఇంత మంది కార్మికులను నియమించ లేదట.

ఆనకట్ట నిర్మాణం, కాల్వల ప్రత్యేకం పని 1964 నాటికి పూర్తి కావాలని ప్రభుత్వ సంకల్పం. ఈ సంకల్పం నెరవేరాలంటే అర్థబలం, ఆర్థికబలం, వస్తు సామగ్రి తగినంతగా లభించవలసి ఉంటుంది. ప్రాజెక్టు అధికారులకు పై మూడు సక్రమంగా, తగినంతగా లభిస్తున్నాయని చెప్పటానికి వీలులేదు. సిమెంట్, ఉక్కు మొదలైన అత్యవసర వస్తువులు సకాలానికి అందటం లేదని, కేంద్ర ధన సహాయం కూడా తగినంతగా లభించటం లేదని అప్పుడప్పుడు వినవస్తున్నది. ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యం జరిగిన కొద్దీ, సంవత్సరానికి 50 కోట్ల రుపాయల నష్టం సంభవిస్తుందని ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు హెచ్చరించారు. ఈ హెచ్చరిక కేంద్ర ప్రభుత్వానికి ఎంతగా వర్తిస్తుందో ప్రాజెక్టు సిబ్బందికి కూడా అంతగా వర్తిస్తుంది. అయితే, ముఖ్యమైన సమస్య ద్రవ్యం కొరత. కేంద్రం తగినంత ధనాన్ని అందజేస్తున్నట్లయితే, ప్రాజెక్టు నిర్మాణాన్ని అనుకున్న దానికంటే ముందుగానే పూర్తి చేయటానికి అవకాశం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో తన బాధ్యతను గుర్తించాలి.

ధనస్పతిలో కలిపే రంగు పదార్థం

రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

వనస్పతిలో కలిపేటందుకు తగిన రంగు పదార్థం దొరక లేదని ప్రభుత్వం సాకు చెబుతున్నందుకు నేడు రాజ్యసభలో పెక్కుమంది విమర్శించారు.

తగిన రంగు పదార్థాన్ని కనిపెట్టేటందుకు సమర్థులైన విదేశ నిపుణుల సహాయాన్ని పొందటం మంచిదని పెక్కుమంది సభ్యులు సూచించారు.

ఐరన్ ఆక్సైడ్ పదార్థాన్ని వనస్పతిలో కలపవచ్చునని శ్రీ సతీష్ చంద్ర సూచించినట్లు శ్రీ దేవకీ నందన్ నారాయణ్ ప్రశ్నకు శ్రీ ఎ. ఎమ్. థామస్ సమాధానమిచ్చారు.

రంగు కంటికి నదురుగా ఉండక పోవటమే గాక, ఐరన్ ఆక్సైడ్ వంటికి కూడా హానికరమని ప్రభుత్వానికి నిపుణులు సలహా ఇచ్చినట్లు ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ థామస్ వెల్లడించారు.

రంగు పదార్థాన్ని కనుక్కొనే విషయం పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించటం లేదన్న ఆరోపణను ఆయన ఖండించారు.

డాక్టర్ రాధాకృష్ణన్: మీరు దాన్ని గూర్చి బాగానే ఆలోచిస్తున్నారు. అయితే దాని అంతు కనుక్కోవటం లేదు.

శ్రీ ఎస్. ఎమ్. లింగం: విజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన ఈయుగంలో తగిన రంగు పదార్థాన్ని కనుక్కోలేక పోయినదంటే మమ్మల్ని నమ్మమంటారా? ప్రభుత్వానికి చేతకాకపోతే విదేశాల సహాయం కోరవచ్చుగదా!

రంగుపదార్థాన్ని కనుక్కోవటం మనకు మించినపని కాదని శ్రీ థామస్ అన్నారు.

రంగుపదార్థాలలో కర్బనద్రవ్యాలు కలవరాదని కేంద్ర ఆహార ప్రమాణాల సంఘం సూచించినదనీ, ఇంకా పరిశోధనలు జరపవలసి ఉన్నదనీ ఆయన అన్నారు.

శ్రీ టి. ఎస్. పట్టాభిరామన్: ఆహార పదార్థ వ్యాపారంలో కల్తీ కలిపే నిపుణులు బోలెడుమంది ఉన్నారు. ప్రభుత్వంవారి సహాయాన్ని తీసుకొనవచ్చుగదా!

సభాధ్యక్షుడు మరో ప్రశ్నను తీసుకొన్నారు.

500 కుటుంబాలకు ఒక చౌక బియ్యం డిపో

కమ్యూనిస్టుపార్టీ పునరభ్యర్థన

హైదరాబాద్, సెప్టెంబర్ 9

చౌకబియ్యం డిపోలను తెరవాలన్న ఆందోళనను ఇంకా కొనసాగించవలసినదిగా రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నిర్వాహక వర్గం నేడు పార్టీ కమిటీలన్నిటినీ ఆదేశించినది. ఇతర పార్టీలు, వ్యక్తులు కూడా ఈ ఆందోళనలో పాల్గొని సహకరించాలని నిర్వాహకవర్గం విజ్ఞప్తి చేసినది.

సెప్టెంబర్ 4 వ తేదీ నుంచి 7 వ తేదీవరకు పార్టీ నిర్వాహక వర్గం ఇక్కడ జరిపిన సమావేశంలో ఆహార పరిస్థితి ప్రత్యేకంగా ఒక తీర్మానంచేసి 500 కుటుంబాలకు ఒక దుకాణం చొప్పున పట్టణాలలోను, గ్రామాలలోను చౌక డిపోలు తెరవాలని ప్రభుత్వాన్ని తిరిగి అభ్యర్థించినది. తీర్మానం పాఠాన్ని పత్రికలకు నేడే విడుదల చేశారు.

బియ్యం రూపాయికి రెండున్నర శేర్లు, జొన్నలు రూపాయికి నాలుగు శేర్ల చొప్పున ఇవ్వాలనీ, రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను అఖిల పక్ష ఆహార కమిటీలు నెలకొల్పాలని కూడా నిర్వాహక వర్గం ఆ తీర్మానంలో కోరినది.

కొలంబో, సెప్టెంబర్ 9

సింహళం, క్యూబా దేశాలనుమధ్య రాయబార సంబంధాలను నెలకొల్పుకొనటానికి ఉభయ దేశాలు అంగీకరించాయి.

ధ్వని-ప్రతిధ్వని

ఆలిండియా రేడియోలో "ఐడియాల" కొరత

"నేను మ్యాటినీ మంచిదంటే, మా వారు ముందటి ఆట శ్రేష్ఠం అన్నారు."

ఇటీవల ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రం ప్రసారం చేసిన ఒక వనితామణి ప్రసంగం కొంచెం ఇంచుమించు పై వాక్యంతో ప్రారంభమైనది. ఉపోద్ఘాతం కొరకు రచయితలు, రచయిత్రులు అప్పుడప్పుడు గిలగిల లాడటం కొత్త విషయం కాదు కాని, గంపెడంత అశ్లీలార్థం కలిగి ఉన్న పై వాక్యంతో ఒక నారీమణి తన వ్యక్తిగత అనుభవాన్ని, ప్రత్యేకించి తనకు, తన భర్తకు మధ్య నడిచిన వాగ్వివాదాన్ని, రేడియో ద్వారా "బ్రాడ్ కాస్ట్" చెయ్యటం, అందుకు అనుమతి లభించటం చాలా అరుదు.

ఇటువంటి అవకతవకల మాట అటుంచి, మొత్తం మీద ఆలిండియా రేడియో కార్యక్రమాలలో "ఐడియాల" (భావాల) కొరత స్పష్టంగా కనిపిస్తుంది. రేడియో వారితో వచ్చిన బాధ ఏమిటంటే వారి కార్యక్రమాలలో పాల్గొనే వారిని ఆలోచించనివ్వరు; ఆలోచించే వారిని దరిజేర నివ్వరు. ఏవో కొన్ని తప్పించి, రేడియో ప్రసంగాలు సాధారణంగా చాలా బండబాదుడుగా నైనా ఉంటాయి లేదా పాత చింతకాయ పచ్చడి మోస్తరుగా నైనా ఉంటాయి. వాటిలో సర్వ సాధారణంగా మెదడుకు మేత లభించే అంశాలు కలిపించవు.

రేడియో వారు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అప్పుడప్పుడు ఏర్పాటు చేసే చర్చాగోష్ఠులు మరీ ఘోరం. బహుశా ఇంత కంటె దండగ కార్యక్రమం మరొకటి ఉండబోదు. ఈ కార్యక్రమం పేరుకు మాత్రమే చర్చాగోష్ఠి. నిజంగా జరిగేది మరొకటి. ఏ విషయం గురించి అయితే, చర్చాగోష్ఠి ఏర్పాటు చేస్తారో, దానిని గురించి శ్రోతలకు వివరంగా చెప్పటానికి, దానికి సంబంధించిన ఒక ఉన్నతాధికారిని పిలిపిస్తారు. అతడు గోష్ఠికి నాయకుడు. సాధారణంగా అతగాడికి ఆఫీసులో క్రింది ఉద్యోగులు తయారు చేసిన "నోట్సు" పై సంతకాలు చేయటమే కాని, రచన, ప్రచారం, ఇత్యాది సున్నితమైన పనులు అనసిరి చేతకావు. అతనికి తోడుగా "రద్దనం చేసేవారి తమ్ముళ్ల"వలె మరో ఇద్దరుఉంటారు. వీరి పని అడపాతడపా కొన్ని చవట ప్రశ్నలు వెయ్యటం. ప్రశ్న ప్రశ్నిం ఎవరు వ్రాస్తారో కాని, అది అతి ఘోరంగా ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని చర్చాగోష్ఠి అనటం ఎంత వెక్కిరింపుగా ఉంటుందో, దానిలో జనమేజయపాత్రవహించవలసిందిగా ఆహ్వానింపబడిన వారికి అది అంత అవమానకరంగా ఉంటుంది. పైగా, చెప్పే దానిలో బండబాదుడుతప్పించి, మెచ్చదగిన అంశం ఏమీ లేనప్పుడు, ఉన్న తాధికారిచేత నేగడగడ వాగించవచ్చుగదా? అతని మీసాలొత్తటానికి మరో ఇద్దరిని ఆహ్వానించటం, వారిద్దరికీ చెరో పదో, పదిహేనో సమర్పించటం కాలవ్యయం. ధనవ్యయం కాదా?

కాలాన్ని ఈవిధంగా దుర్వినియోగం చెయ్యటం అన్నది కార్మికుల కార్యక్రమంలోను, మహిళా కార్యక్రమంలోను కూడా జరుగుతున్నది. వీటిలో చెప్పదలచు కొన్నదేదో ఎవరో ఒకరు సూటిగా చెప్పటానికి బదులు, ఇద్దరు ముగ్గురు కలిసి (కొండొకచో ఒక వనితామణి కూడా) బాతాఖానీ కొట్టడం జరుగుతున్నది.

అరగంట సేపు శ్రోతలను విసుగెత్తించకుండా కార్మిక సమస్యలను గురించి, మహిళా సమస్యలనుగురించి మాట్లాడటం సామాన్యమైన విషయం కాదు. ముఖ్యంగా కార్మికుల కార్యక్రమాన్ని నిర్వహించే వారికి కార్మిక సమస్యలను గురించి క్షుణ్ణంగా తెలుసుండాలి. దానికి ప్రత్యేక సిబ్బంది అవసరం. కవులను కార్మికుల కార్యక్రమాన్ని నిర్వహించమనటం అన్యాయం. వారాపని చెయ్యలేరు. అందుచేత, హైదరాబాద్, విజయవాడ కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేవారు కేవలం బాతాఖానీ బృందాలుగా తయారైనారు. బాతాఖానీ కొట్టటం రూపాన బద్ధకమైన రికార్డులు వేస్తున్నారు. అయితే, విజయవాడ బృందం శ్రోతలను రంజింపజేసేటట్లు బాతాఖానీ కొట్టడంలో నేర్పరులు

ఇక సంగీతానికి సంబంధించినంత వరకు, శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి ప్రియ శిష్యుడైన శ్రీ మాకెల్ల కేశవరావుగారు చేరిన తర్వాత హైదరాబాద్ కేంద్రంలో పరిస్థితి కొంత మెరుగైనది. అయితే, ఆయన ప్రోగ్రాముల సంఖ్య తగ్గించటం మంచిది. తినగా, తినగా గారెలు చేదెక్కు తాయంటారు పెద్దలు. ఏది ఏమైనప్పటికీ, అతి వర్జయేత్. గాత్ర సంగీతం గురించి చెప్పాలంటే కుమారి పాకాల సావిత్రీదేవిగారి కచేరి శ్రావ్యంగానే ఉంటుంది. ఇక తక్కిన ప్రోగ్రాముల లో చెప్పుకోదగినవేమీ లేవు. లలిత సంగీతమైతే ఘోరం. ఆదివారంనాడు రాత్రి 8 గంటలకు ప్రసారం చేసే సినీ రికార్డులు రోత పుట్టిస్తున్నాయి. మంగళవారంనాడు అదే సమయములో వినిపించే "శ్రోతలు కోరిన రికార్డులు" నిజానికి శ్రోతలు కోరని రికార్డులు. ఈ కార్యక్రమాన్ని ఇదే విధంగా కొనసాగిస్తే, కొన్నాళ్ళకు అవి "శ్రోతలు సహించని రికార్డులు"గా తయారవటం తథ్యం.

—"కూచిమంచి"

ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్

శ్రీ ప్రకాశచంద్ర శతపథి ప్రకటన

విజయవాడ, సెప్టెంబర్ 9

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి వైద్యశ్రీ ప్రకాశ చంద్ర శతపథి గారిలా ప్రకటిస్తున్నారు:

ఆంధ్ర ప్రభుత్వముచే 1956 లో చేయబడిన ఆంధ్ర ఆయుర్వేదిక్ అండ్ హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టము ననుసరించి ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషను చేయుట ప్రారంభమైనది. ప్రభుత్వము రిజిస్ట్రేషను చేయుటకుముందు పత్రికా ప్రకటన రిజిస్ట్రేషను వివరాలను వెల్లడిస్తూ ప్రకటించ గలదని, అప్పటి నుండి రిజిస్ట్రేషను ప్రారంభము కాగలదని సాధారణముగ వైద్యులు నమ్మి, ఆప్రకటనను గూర్చి యెదురు చూస్తూ ఉండిరి. కాని ఆయుర్వేద బోర్డు వారు రిజిస్ట్రేషను ప్రారంభించి అప్పుడే దరఖాస్తులు స్వీకరించు చున్నారు. కనుక ఆయుర్వేద వైద్యులు వెంటనే రిజిస్ట్రేషను చేసుకొన గోరుచున్నాను.

ప్రస్తుత చట్టముననుసరించి ఆయుర్వేద వైద్యులు రెండు విధాలుగా రిజిస్టర్ చేసుకొనవచ్చు.

1. పదేండ్ల వైద్యానుభవమున్న వారు.
2. ఇతర రాష్ట్రములలో లోగడ రిజిస్టరు అయినవారు. మొదటి తరగతికి చెందినవారు రిజిస్ట్రేషను అగుటకు రిజిస్ట్రేషను ఫీజు 20 రూపాయలు, స్టాంపుఫీజు మూడురూపాయలు చెల్లించవలసి ఉంటుంది. ఈ తరగతి క్రింద రిజిస్టరగు వారు పదేండ్ల వైద్యానుభవముండినబదేండ్లలోపు వారైతే- వీరిని బోర్డు వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసిన- మూడేళ్ళలోగా వీరు పరీక్షకు కూర్చొని ఉత్తీర్ణులు కావలసి ఉంటుంది. లేనియెడల వీరి రిజిస్ట్రేషను రద్దవుతుంది. నలుబదేండ్లుదాటిన వారికి పరీక్ష యుండదు. ఈ వయః ప్రమాణము 18-10-1956 నాటికి సరిగా గణించబడుతుంది. అందువలన దరఖాస్తు చేసిన తేదీకి నలుబదేండ్లు దాటిన లక్షణము లేదు. చట్టం చేయబడిన 18-10-1956 నాటికి నలుబదేండ్లు పూర్తికావలసి ఉన్నది. ఇది వైద్యులు ముఖ్యముగా గమనించవలసిన అంశము. పదేండ్ల వైద్యాంగ అనుభవమున్నవారు రిజిస్టరు కాబడుటకు-లోగడ రిజిస్టరయిన యిరువురు వైద్యులు సిఫారసు చేయవలసి యుండును.

వయస్సుకు సంబంధించిన ధృవపత్రము పంపుకొనవలసి యుండును. ఈ ధృవ పత్రము గ్రామాధికారుల రిజిస్టరు నుండి తీసుకొనబడి వారిచే ప్రాయబడి యుండవలెను. గ్రామాధికారిచే పేర్కొనబడిన యీ ధృవపత్రము తహశీల్దారుకు తక్కువగాని హోదా గల ఉద్యోగస్తులచే ఆమోదింపబడి ఉండాలి. లేదా స్కూలు సర్టిఫికెటునందుదహరింపబడిన వయః ప్రమాణము, ప్రస్తుతం అమలునందున్న ఇన్సూరెన్సు పాలసీలో ఉపదర్శింపబడిన వయః ప్రమాణము గాని, (స్కూలు సర్టిఫికెటు, ఇన్సూరెన్సు పట్టా పంపబడి యుండును) లేదా వైద్యులకు తెలిసిన పెద్ద మనిషి తహశీలుదారు వద్ద ధృవపత్రము పొంది పంపుట గాని, అర్హత గల వైద్యుడు ఆఫీసును యెదుట గాని, రిజిస్ట్రేషను యెదుట గాని లేక శాసన సభ్యులు, లోక్ సభ సభ్యుడు వీరలలో యెవరి యెదుటనైనను వయస్సును సంబంధించిన ధృవపత్రము దరఖాస్తుతో పంపవలసి ఉన్నది. ఈ వివరములన్నీ పరిశీలించి ఖాస్తు ఫారమునందు గలవు. పరిపూర్తి జేసి రుసుము, స్టాంపు ఫీజు కలిపి మనియార్డరు చేసి, ఆ మనియార్డరు పత్రముతో దరఖాస్తు ఫారము, వయస్సుకు సంబంధించిన ధృవపత్రము కలిసి, "ది రిజిస్ట్రార్, ఆంధ్ర ఆయుర్వేదిక్ అండ్ హోమియోపతిక్ బోర్డు, చార్మినార్ హైదరాబాద్" విలాసమునకు పంపవలెను.

నెహ్రూతో లావోస్ ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

లావోస్ ప్రధాని శ్రీ కంఫాన్ పాన్యా నిన్న సాయంత్రం ఇక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొని 45 నిమిషాల పాటు ఆయనతో సంభాషణలు జరిపారు.

లావోస్ సమస్య, ఆ విషయంలోతన ప్రభుత్వ విధానాన్ని గూర్చి నెహ్రూతో జరిపిన సంభాషణల్లో ఆయన వివరించినట్టు తెలుస్తున్నది.

ఐక్యరాజ్య సమితి సమావేశంలో పాల్గొనటానికి గాను న్యూయార్కు వెళుతూ లావోస్ ప్రధాని నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు. నేటి ఉదయం ఆయన ఇక్కడి నుంచి న్యూయార్కు బైల్దేరి వెళ్ళారు.

"పట్టణ ప్రాంతాలలో బేసిక్ విద్య"

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

పట్టణ ప్రాంతాలలో బేసిక్ విద్యను ప్రవేశ పెట్టవలసిన అవసరాన్ని ప్రజలకు వివరించడానికై, జాతీయ ప్రాతిపదిక విద్యా సంస్థ "పట్టణ ప్రాంతాలలో బేసిక్ విద్య ఏర్పాటు" అనే విషయమై ఒక చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తోంది. ఈ చర్చాగోష్ఠి సెప్టెంబరు 10 వ తేదీ గురువారంనాడు న్యూఢిల్లీలో 43, ఫ్రెండ్స్ కాలనీలో ఉన్న సదరు సంస్థ ఆవరణలో ప్రారంభ మౌతున్నది.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రేమ్‌సింగ్ వర్మ చర్చాగోష్ఠిని ప్రారంభిస్తారు. గోష్ఠిలో శ్రీ శ్రీమన్నారాయణ, శ్రీ జి. రామచంద్రన్, శ్రీ ఎ. ఇ. టి. బారో, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, శ్రీ మాసన్, శ్రీ పిల్లి పల్లర్ తదితరులు ప్రధానాచార్యులు, ఇతర ప్రముఖ విద్యా వేత్తలు పాల్గొంటున్నారు.

మంగోలియా ప్రధాని ఇండియా రాక

కలకత్తాలో స్వాగతం

కలకత్తా, సెప్టెంబర్ 9

మంగోలియా రిపబ్లిక్ మంత్రి వర్గమండలి అధ్యక్షుడు యుమాజగిన్ సెడెన్‌బాల్ నేటి ఉదయం కుమింగ్ నుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. మంగోలియా విదేశాంగ మంత్రి, మంత్రి వర్గ మండలి ఉపాధ్యక్షుడు కూడా ఆయనవెంట వచ్చారు. బెంగాల్ ఆహార మంత్రి శ్రీ పి. సి. సేన్, ఇండియాలోని చైనా, మంగోలియా రాయబారులు డఫ్‌డఫ్ విమానాశ్రయంవద్ద వారికి స్వాగతం ఇచ్చారు.

కె.పి.సి.సి. సభ్యునికి కత్తి పోట్లు

క్విలన్, సెప్టెంబర్ 9

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బాలకృష్ణ పిళ్ళను నేటి ఉదయం ఎవరో కత్తితో పొడిచారు.

నిన్న ఎర్నాకులంలో కె.పి.సి.సి. సమావేశానికి హాజరై తిరిగి వస్తుండగా ఆయనపై ఈ దురాగతం జరిగినది.

శ్రీ పిళ్ళ తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను హాస్పటల్‌లో చేర్చారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ కారుపై రాళ్లు

త్రివేంద్రం, సెప్టెంబర్ 9

అలప్పుజిల్లాలోని మావేలికరలో రెండు మైళ్ళదూరంలో, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ కారుపై పెద్దపెద్ద రాళ్ళు పడ్డాయనీ, శ్రీ గోపాలన్ కొద్దిపాటి గాయాలు తగిలాయనీ, త్రివేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ప్రకటించినది.

సమితి పరిశీలక సంఘం సభ్యులు

న్యూయార్కు, సెప్టెంబర్ 9

లావోస్ విషయం పరిశీలన కోసం సమితి నియమించిన సభ్యుల పేర్లను నేడు ప్రకటించారు.

సభ్యులు వీరే:

సమితిలోని అర్జెంటైనా ప్రతినిధివర్గం నాయకుడు బ్రిగేడియర్ జనరల్ పెరిగ్రినో పాస్, శ్రీ లుడోవికో జాస్కాలస్కి, పోలాండ్ సభ్యుడు పి. యాట్రో, శ్రీ మిని మిలియాన్, ప్రతినిధి బూర్గిలా. ఈ ప్రతినిధులలో పదిమంది సహాయ సభ్యులు కూడా పనిచేస్తారు.

చైనా ఆరోపణ పై బ్రిటన్ ఖండన

లండన్, సెప్టెంబర్ 9

భారత దేశం అస్వతంత్రంగా ఉన్న రోజుల్లో బ్రిటన్ చైనాపై దురాక్రమణ చేసినదన్న చైనీస్ ఆరోపణను బ్రిటిష్ ప్రభుత్వం నేడు ఖండించినది.

బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు చైనీ ఆరోపణను ఖండించారు.

బ్రిటన్ దురాక్రమణ చేయటం వల్ల భారత, చైనా దేశాల మధ్య దీర్ఘకాల వివాదం సాగుతున్నదని చైనీస్ ప్రధాని చౌ ఎన్ లై ఆరోపణ చేసిన మీద ట విదేశాంగ శాఖ ప్రతినిధి పై విధంగా అన్నారు. నిన్న ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖలో చౌ ఎన్ లై పై ఆరోపణ చేసారు.

సంపాదక లేఖలు

ఆర్. టి. సి. బస్సు రేట్లు

ఆర్యా!

ఆర్. టి. సి. బస్సులయొక్క రేట్లను నయా పైసలలో మార్పుట వలన (స్టేజికి 20 పైసల చొప్పున చేయుటవలన) కార్పొరేషన్‌కు వేలకొలది రూపాయల నష్టము కలుగుచున్నదని, ఆర్. టి. సి. ముఖ్యాధికారి శ్రీగురు ప్రసాద్‌గారు, ఇతర అధికార వ్యక్తులు పత్రికా ప్రకటనల ద్వారా తెలిపినారు. కాని అధికార బాధ్యత గలవారే అబద్ధము చెప్పుటకు కారణమేమియో తెలియకున్నది. బస్సు రేట్లు నయా పైసలలో మార్పుటవలన బస్సు ఛార్జీలు పెరిగినవే కాని తరగలేదు. ఈక్రింది నిదర్శనముల ద్వారా ఏతద్విషయం తెలియ గలదు.

1. మహబూబునగరు నుండి జడ్చర్లకు (అప్పన్నపల్లి లేక భూత్‌పూరు ద్వారా) ఇంతకు ముందు రూ. 0-6-9 లేక 0-42 నయాపైసలు పుచ్చుకొనేవారు. కాని నయాపైసలలో మార్చిన తదుపరి అప్పన్నపల్లి ద్వారా 0-60 పైసలు, భూత్‌పూరుద్వారా 0-60 పైసలు ఛార్జి చేస్తున్నారు.

2. మహబూబునగరు నుండి అమరాబాదుకు ఛార్జీ ఇంతకుముందు రు. 3-13-9 ఉండెను. కాని ఇప్పుడు 4-00 ఛార్జీ తీసుకొనుచున్నారు మైలుకు 0-05 న. పై. చొప్పున చేయడమే తడవుగా మధ్య మధ్య కొన్ని స్టేజీలను పెంచి ఛార్జీలు అధికము చేసినారు. బస్సు రేట్లు నయా పై. మార్పుటవలన కార్పొరేషకున్ లాభమే కలదు కాని నష్టములేదు.

ఛార్జీలు ఎక్కువ తీసుకొన్నా సరే కాని ప్రయాణీకులకు సరియైన సదుపాయములుఅయినా లభించడములేదు. ముఖ్యముగా మహబూబు నగరము డిపోయందు శుద్ధ చెత్త బస్సులు గలవు. ఇంత అధ్వాన్నమైన బస్సులు మరే జిల్లాలోనులేవు. చెత్త బస్సులగుట వలన సరియైన సమయమునకు వెళ్ళలేకపోవుచున్నవి. ఆలస్యముగా వెళ్లినను మార్గమధ్యమునందే మజ్లీలు వేయుచున్నవి. ఇట్టి సంఘటనలు దినదిన మెక్కువగుచున్నవి. బస్సులలో సీట్ల స్థితి చెప్పనలవి కాదు. ఈ సీట్లపై కూర్చుండి 8 మైళ్ళు ప్రయాణము చేసిన శరీరం అంతా కుళ్లిపొడిచినట్లు బాధపడుతున్నది. కావున మహబూబునగర జిల్లా ప్రయాణీకుల కష్టములను గ్రహించి మహబూబు నగరము డిపోకు తొందరగా కొత్తబస్సులను తగిన సదుపాయములతో ఏర్పాటు చేయగలరని, నూతనముగా ఏర్పాటు చేసిన అనవసర స్టేజీలను తొలగించి ప్రజల పై బస్సు రేట్లు అధిక భారము పడకుండా చూడగలరని ఆర్. టి. సి. అధికారులను. ముఖ్య మంత్రిని కోరుచున్నాను.

మహబూబ్ నగర్ బస్సు ప్రయాణీకుల సంఘం అధ్యక్షుడు

రక్షణ శాఖ విమానాల నిర్మాణం

వచ్చే సంవత్సరం పూర్తి కాగలదని లోక్ సభలో ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

భారతదేశంలో నిర్మిస్తున్న ఆఫ్రో 748 విమానాలలో మొదటిది వచ్చే సంవత్సరారంభంలో విహారానికి సిద్ధం కాగలదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు లోక్ సభలో ప్రకటించారు.

ఆఫ్రో 748 విమానాల నిర్మాణంపై గంటసేపు జరిగిన చర్చకు సమాధానంలో ఆయన పై విధంగా అన్నారు.

ప్రస్తుత కార్యక్రమంప్రకారం 1961 వ సంవత్సరంనాటికి ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్‌కు అవసరమైన కొన్ని విమానాలను రక్షణ మంత్రిత్వ శాఖ సప్లై చేయగలదని ఆయన అన్నారు. రక్షణ శాఖ విమానాలు అందేలోగా కొత్తగా ఏవైనా విమానాలు కావలసివస్తే వేరే ఎక్కడైనా కొనుక్కోవచ్చునని ఆయన అన్నారు.

అన్నిటికన్న మేలైన విమానాలు ఆఫ్రో 748 కనుక వాటి నిర్మాణానికే రక్షణ శాఖ పూనుకొన్నదని అయిన అన్నారు.

భారత దేశంలో బెస్త రేవులు కావాల్సినన్ని. ఇవి ఆహారోత్పత్తి కొరతను భర్తీ చేస్తాయి. ఈ విషయంలో మన దేశానికి ప్రపంచంలో ఎనిమిదవ స్థానం లభిస్తుంది.

చేపల్ని పెద్ద ఎత్తున పెంచాలంటే నాణ్యమైన మేలురకపు చేపల గుడ్లు కావాలి. ఇటీవల వీటి ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచవర్ష ప్రణాళిక క్రింద అనేక పరిశోధనలు చేస్తున్నాయి.

చిత్రంలో మరీ ఉత్సాహంతో వలలో చేపల్ని పడుతున్న ఇద్దరు బెస్తల్ని చూడవచ్చు.

టిబెట్: సమితికి దలైలామా విజ్ఞప్తి

డాగ్ హేమర్‌షెల్డ్‌కు లేఖ

ఐక్యరాజ్య సమితి (న్యూయార్క్), సెప్టెంబర్ 9

టిబెట్ సమస్యపై చర్య తీసుకోవలసిందిగా దలైలామా నేడు ఐక్యరాజ్య సమితికి విజ్ఞప్తి చేసారు.

సమితి కార్యదర్శి శ్రీ హేమర్ షెల్డ్‌కు ఒక లేఖలో దలైలామా పై విజ్ఞప్తి చేసారు.

ఐక్యరాజ్య సమితిలో టిబెట్‌కు సభ్యత్వం లేదు. అయితే ఏదైనా ఒక సభ్యత్వ దేశం టిబెట్ విజ్ఞప్తిని వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశంలో చర్చనీయాంశంగా ప్రతిపాదించ వచ్చు.

1950 వ సంవత్సరంలో చైనా దురాక్రమణ చేసినప్పుడు టిబెట్ సర్వస్వతంత్ర ప్రతిపత్తిగల దేశమని దలైలామా లేఖలో పేర్కొన్నారు. తన వాదానికి సమర్థనగా ఆయన పెక్కు విషయాలను ఉల్లేఖించారు.

మానవతా దృక్పథంతో ఐక్యరాజ్య సమితి సత్వర చర్యను గైకొనాలని టిబెట్ నాయకుడు విజ్ఞప్తి చేసినట్లు అంతర్జాతీయ వ్యవహారాలలో సర్వత్రా అమోదించబడిన శాసనాలను చైనా ఉల్లంఘించినదని దలైలామా ఆరోపించారు.

ఎల్ సాల్వడార్ ప్రతిపాదనను వాయిదా వేయాలని 1950 వ సంవత్సరం నవంబర్ 20 వ తేదీన సాధ్య సంఘం గైకొన్న నిర్ణయాన్ని ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు.

చైనీస్ దళాల దురాక్రమణ అంతం కాలేదని తెలియచేయటానికి విచారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సమస్య శాంతియుత పరిష్కారం కోసం తాను, తన ప్రభుత్వం చాలా సార్లు ప్రయత్నించామనీ, అయితే తమ

రాయప్ప చెరువు నీటి మట్టం తగ్గుదల

హనుమకొండ, సెప్టెంబర్ 9

రామప్ప చెరువులో నీటి మట్టం క్రమంగా తగ్గుతున్నది. నీటిని ఇంకా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. 500 మంది కార్మికులు పని చేస్తున్నారు.

కావలెను

మాస్కిములోతేరి రు. 4. బట్టు బడితో తప్పుకుండ రు. 1,300 పైగా సులభ మాస్కిము పంపిణీ చేయుటకు అభ్యర్థులు కావలెను. నియమములు, వివరములకు రు. 4/- ఎమ్. ఓ. చేయండి.

J. M. C. Sports
P. O. Navipet (C. R. Sec.) A. P.

దసరా, దీపావళి పండుగలకు స్త్రీలకు, పురుషులకు కావలసిన అన్ని రకాల బట్టలు మచ్చినవి

ఆర్. ఆర్. గోపాల్

క్లాత్ మర్చంట్, పిఠ్ఠాగోట్టి
హైదరాబాద్
ఫోన్: 4854 స్థాపితం: 1914
(Khan & Sons)

గడియారము రూ. 6 లకే

టైమ్ సిస్టం వలన 15 జువల్సు గల 5 సంవత్సరముల గ్యారంటీగల, చేతి గడియారంపొందండి. తపాలఖర్చు రు. 1-25 అదనము. ఈ విధానం మా హనీమూన్ సెంటును ప్రచారం చేయడానికి ప్రవేశపెట్టినిది. ఈపద్ధతి మీకు నచ్చని యెడల డబ్బు వాపసు చేయబడును.

LONDON TRADING AGENCY,
(Ah-3) Jullundur City.

నేటి నుంచి ప్రారంభం

ప్రభాత్ వారి

గాంధారి గర్వ భంగం

అమర్ టాకీస్-చిలకలగూడ

నేడు, రేపు, ఎల్లుండి ఉదయం

ఆట: "కింగ్ ఆఫ్ పెర్షియా రేంజర్స్"

విజయవంతమైన 4వ సంయుక్త వారం!

అశేష ప్రజాదరణ పొందుచున్న వినోదాత్మక సాంఘిక చిత్రం

రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి

శభాష్ రాముడు

ఎన్. టి. రామారావు, గిరిజ, గుమ్మడి, రమణమూర్తి, కాంతారావు, దేవిక, మాలిని, రేలంగి.

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30

మార్కండేయ వరంగల్ — రమేష్ నిజామాబాద్

(Nima) — రాజశ్రీ రిలీజ్ —

పార్లమెంట్‌లో ప్రశ్నోత్తరాలు

పాలపొడి పంపిణీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

ఇండియాలోని 'చర్చ్ వరల్డ్ సర్వీసు', 'నేషనల్ క్రిస్టియన్ కౌన్సిలు' ప్రతినిధులకూ, సహాయము, విరాళాల సంఘం డైరెక్టరుకూ వారి వారి మాతృ సంస్థలు, 1951, ఇండో—యు. ఎస్. ఒప్పందం క్రింద పాలపొడిని పంపించారనీ, యీ పొడిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సాంఘిక సంక్షేమ సంస్థలూ, పాఠశాలలూ, అనాథ శరణాలయాలు వగైరా సంస్థల ద్వారా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశామనీ, శ్రీ దశరథ దేవ్, శ్రీ భక్త దర్శన్‌లు మున్న లోక్ సభలో అడిగిన ప్రశ్నకు బదులు లిఖితపూర్వక సమాధానంలో ఆంధ్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. సి. సర్మార్కర్ తెలియ జేశారు.

1951 ఇండో— యు. ఎస్. అగ్రిమెంటు ప్రకారం యీవిరాళం ద్వారా పై సంస్థలకు లభించిన వాటిని పంపిణీ చేసే విషయంలో భారత ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వాలు గానీ, స్థానిక అధికారులు గానీ ఏ విధమైన ఆక్షేపణ కల్గించుకోవడం లేదని కూడా శ్రీ కర్మార్కర్ అన్నారు.

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియాకు పెట్టుబడి రూపంలో గానీ, ఋణ రూపంలోగానీ భారత ప్రభుత్వం ఎట్టి ఆర్థిక సహాయాన్ని చేయడం లేదనీ, అయితే ఆ కాళ్ళాణి ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా సర్వీసును వినియోగించుకుంటున్నందుకు సాలీనా కొంత మొత్తం చెల్లిస్తున్నదనీ కేంద్ర సమాచార రేడియో మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ రాజ్యసభలో శ్రీ దయాభాయ్ వి. పటేల్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు.

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా మేనేజ్‌మెంటుతో ఒప్పందం ఫలితంగా ప్రభుత్వానికి ఎట్టి కంట్రోలైనా ఉన్నదా అనీ, ఆసంస్థ నిబ్బంది, ఆ నిబ్బంది తొలగింపు, బదిలీలు, ఉద్యోగ హోదాల తగ్గింపు విషయాలలో ప్రభుత్వానికి కంట్రోలు ఉన్నదా అన్న ప్రశ్నకు శ్రీ రాజగోపాలన్ లేదని సమాధానం చెప్పారు.

విదేశాలలోని భారతీయ శాస్త్రజ్ఞులు

జాతీయ రిజిస్టరులో ఈ సంవత్సరం జూన్ ఆఖరువరకూ పేర్లు నమోదు అయిన 2800మంది విదేశాలలోనే వుంటున్న భారతీయ శాస్త్రవేత్తలూ, సాంకేతిక శాస్త్రజ్ఞులలోనూ 950 మంది యిప్పటికే విదేశాలలోనే వున్నారనీ, వారిలో 945 మంది విద్యార్థులనీ, 1,005మంది పూర్తికాలపు ఉద్యోగులనీ, అనేక మంది పూర్తికాలపు ఉద్యోగులు ప్రత్యక్ష శిక్షణకు ప్రముఖ సంస్థలలో చేరారనీ కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖలో మంత్రి శ్రీ బి.యన్. దాతార్ లోక్ సభలో శ్రీ హేమ్‌బారువా, శ్రీ పి. సి. బొరువాల ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు. విదేశాలలోని భారతీయ శాస్త్రవేత్తలు, సాంకేతిక శాస్త్రజ్ఞుల పేర్లను జాతీయ రిజిస్టరులోని ప్రత్యేక విభాగంలో నమోదు చేయడానికి 1957 ఆగస్టునుండి ఏర్పాట్లు జరిగాయని మంత్రి శ్రీ దాతార్ తెలియజేశారు.

మృతవీరుల స్మారక చిహ్నం

అఖిల భారత మృత వీరుల స్మారక చిహ్నం మహాత్మాగాంధీ నాయకత్వం క్రింద భారత స్వాతంత్ర్యసిద్ధికి భారత ప్రజలు నిర్వహించిన మహోద్యమానికి చిహ్నంగానూ, దేశంలోని పలు ప్రాంతాలకూ, పలు రంగాలకూ చెందిన 10,11మంది అజ్ఞాత మృతవీరులకుద్దేశించి చిహ్నంగాను వుండాలని తలపెట్టబడ్డదనీ, ఆ స్మారక చిహ్నం యొక్క తుది రూపం, ఒప్పందం షరతుల విషయంలో వాస్తు శాఖ అధిపతితో సంప్రతింపులు జరుగుతున్నాయనీ కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖలో మంత్రి శ్రీ వి. యన్. దాతార్ లోక్ సభలో శ్రీ శ్రీనారాయణ్ దాస్, శ్రీ రాధా రామన్‌ల ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

మోటారు రవాణా పని వారికి శాసనాలు

మోటారు రవాణా శాఖలో పని చేసే వారి సాధకబాధకాలను గురించి వివిధ వర్గాలతో సంప్రతించడం జరిగిందనీ, వారి ఉద్యోగ పరిస్థితులను చక్కబెట్టడంకోసం త్వరలోనే పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టదలచామనీ, గనుక రవాణా కార్మికుల ఉద్యోగ పరిస్థితులను గురించి విచారించడానికి ప్రత్యేకంగా ఒక సంఘాన్ని యేర్పాటు చేయాల్సిన అవసరం లేదనీ నేడు రాజ్యసభలో శ్రీ ఎస్. సి. శేఖర్ అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక శాఖ ఉప మంత్రి శ్రీ అలీద్ ఆలీ తెలియజేశారు.

ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి

ప్రధాన మంత్రి జాతీయ సహాయనిధి ఏర్పాటైనది మొదలు, 1959 జూలై 31 వరకు ఆ నిధి క్రింద మొత్తం రూ. 1,58,77,380.29 విరాళాలు జమ అయాయి అని విదేశ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ రాజ్యసభలో ఈవేళ శ్రీ పి. ఎన్. రాజభోజ్ ప్రశ్నకు ప్రధాన మంత్రి తరఫున సమాధానమిస్తూ వెల్లడించారు. ఇదే కాలంలో ఈ మొత్తం లోంచి రూ. 1,84,56,088.14 ఖర్చు చేయడం జరిగిందనీ, పోగా, 1959 జూలై 31వ తేదీనాటికి రూ. 1,21,292.15 నిల్వ ఉందనీ ఆమె తెలియ జేశారు.

జరుగుతున్న సంవత్సరంలో జనవరి 1 నుంచి ఆగస్టు 29 వరకు ఈ నిధి నుంచి వరద బాధితుల సహాయార్థం ఈ క్రింది మొత్తాలు మంజూరు చేయడం జరిగింది: కాశ్మీర్ రూ. 2,25,162.30; అస్సాం రూ. 1,20,221.44; మైసూరు - రూ. 20,000.00; ఆంధ్రప్రదేశ్ - రూ. 15,000.00; మణిపూర్ రూ. 10,000.00 కచ్ (బొంబాయి ముఖ్యమంత్రిద్వారా) రూ. 1,500.00.

భారతీయ రైల్వేలలో పొడుగాటి రైళ్లు

యునైటెడ్ స్టేట్సు, రష్యాలలో వలె మనదేశంలో కూడా పెద్ద పెద్ద రైళ్ళు నడిపించాలనుకున్న విషయం నిజమేనా అని లోక్ సభలో కేంద్ర రైల్వేల ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్‌ను ప్రశ్నించారు. అందుకాయన నిజమేనని, ఆగ్నేయ రైల్వేలోని గోవా-బరన్‌పూర్ సెక్షన్‌లో సుమారు 6,800 టన్నుల బరువుతో ఒక రైలును నడిపి కూడా చూచామనీ జవాబు చెప్పారు.

వ్యాక్యూమ్ బ్రేకు ఉపయోగించి ఈ విధంగా రైళ్ళను నడపడానికి గల అవకాశాలను గురించి ఈ ప్రయత్నం వల్ల తెలిసిందని కూడా ఆ రోజున అన్నారు.

శ్రీమతి ఇలాపాల్ చౌదరి అడిగిన ప్రశ్నకు శ్రీ షా నవాజ్ ఖాన్ ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో పై విషయాలు తెలియజేశారు.

దామోదర లోయ కార్పొరేషన్

దామోదర లోయ కార్పొరేషన్ విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థ క్రింద 1957-58లో రూ. 22 లక్షలు, 1958-59లో రూ. 72 లక్షల్లు లాభం వచ్చిందని నేడు లోక్ సభలో శ్రీ నాగిరెడ్డి, మరి ముగ్గురు సభ్యులు అడిగిన ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ తెలియజేశారు.

కేరళ ఆందోళన

ఇటీవల కేరళలో జరిగిన ఆందోళన సందర్భంగా పోలీసులు 68 సార్లు లాఠీ ఛార్జి చేశారు.

పికెటింగు జరుగుతున్న చోట్ల నుంచి లాంఛనంగా అరెస్టుచేయకుండా రమారమి లక్ష మందిని పోలీసులు తొలగించడం జరిగింది. అరెస్టయిన వారు 31,855. జైలుకు పంపబడినవారి సంఖ్య 20,985. ఇంచుమించు 11 వేల మందిని

వరంగల్ ఇంజనీరింగ్ కాలేజీలో సీట్ల సమస్య

శ్రీ పంతులు తెలంగాణా ఎం.పి. ల మెమొరాండం

వరంగల్, సెప్టెంబర్ 9

సాంకేతిక విద్యా రంగంలో తెలంగాణా ప్రాంతం పిమ్మట ఏర్పడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలో వున్నదీ, ఏర్పడిన ప్రాంతీయ ఇంజనీరింగ్ కాలేజీలో 50 శాతం సీట్లు తెలంగాణా ప్రాంతానికి చెందిన విద్యార్థులకే కేటాయించాలని ప్రాంతీయ సంఘం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని యథాతథంగా అమలు పరచటానికి చర్యలు గైకొనాలని కోరుతూ తెలంగాణా ప్రాంతానికి చెందిన పార్లమెంటు సభ్యులు 13 మంది సంతకాలు కల ఒక మెమొరాండాన్ని శ్రీ ఇ. మధుసూధనరావు, కళాశాల స్థాపక కమిటీ సంయుక్త కార్యదర్శి, విద్యార్థి ప్రతినిధి అయిన శ్రీ పి. సుధాకర్ రెడ్డి ఇటీవల దేశ వ్యవహారాల మంత్రి శ్రీ జి. వి. పంత్‌కు సమర్పించారు.

దేశ వ్యవహారాల మంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రితో సంప్రదించి తగు చర్యలు గైకొంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

మంగోలియాకు రేడియో టెలిఫోన్ సర్వీసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

మంగోలియా ప్రధానమంత్రి భారత దేశంలో పర్యటించేటంతకాలం మంగోలియా, భారతదేశాల మధ్య రేడియో టెలిఫోన్ సర్వీసును నడపడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సర్వీసు పెకింగ్ ద్వారా మంగోలియాకు సెప్టెంబర్ 9 నుంచి 16 వరకూ పని చేస్తుంది.

డిజైన్ చేసి తరువాత విడిచి పెట్టడం జరిగింది.

శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ దేశీయాంగ వ్యవహార మంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్ యీ సమాచారం తెలియ జేశారు

అనుబంధ పరిశ్రమలను, సహాయ పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని ఖరారు చేశారు. చిన్నతరహా అనుబంధ పరిశ్రమల కవసరమైన పరికరాలను, విడిభాగాలను ఖరీదు చేయడానికి వివిధ సంస్థలు పెద్ద పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోడానికి ఈ పథకం అవకాశం కల్పిస్తుంది. పబ్లిక్, ప్రయివేటు రంగాలకు చెందిన ప్రముఖ ఉత్పత్తి సంస్థలు ఈ పథకాన్ని సూత్రప్రాయంగా అంగీకరించాయి. అనేక అనుబంధ పరిశ్రమలు నెలకొల్పబడుతున్నాయి. సెన్ రాలే ఇండస్ట్రీస్ ఆఫ్ ఇండియా నాలుగు సహాయక యూనిట్లను, హిందుస్థాన్ యంత్రపు పనిముట్ల కంపెనీ మూడింటినీ, ప్రీమియర్ ఆటో మొబైల్స్ కంపెనీ ఒక యూనిట్‌నూ, మెస్సర్సు కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్సు సంస్థ ఒక యూనిట్‌నూ, జే ఇంజనీరింగు వర్క్సు, ఇండియన్ టెలిఫోనుపరిశ్రమ చెరొక యూనిట్‌నూ నెలకొల్పగలవు. దేశంలో మరికొన్ని సహాయ పరిశ్రమలు నెలకొల్పబడగలవు.

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మరుభాయ్ పాలోక్ సభలో శ్రీ హరిష్ చంద్ర మాథుర్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో పై సమాచారాన్ని తెలియచేశారు.

ప్రణాళికా పథకాలకు రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం సహాయంచేసే విషయంలో 1958లో నిర్ణయించిన విధానమే వర్తమాన సంవత్సరంలో కూడా అనుసరించబడుతుంది.

రాష్ట్ర ప్రణాళికలలో చేర్చిన పథకాలకూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలకూ కేంద్ర సహాయం లభిస్తుంది. అందుకు ఝూ క్రింది నాలుగు నిబంధనలు విధించబడ్డాయి:

1. అట్టి సహాయంలో పెంచు మొత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యనిర్వహణ అడ్వాన్సు క్రింద యిస్తుంది. సహాయంగా యిచ్చే మొత్తంలో నాల్గింట మూడు వంతులు యీ విధంగా 9 సమాన సలసరి వాయిదాలలో యివ్వబడుతుంది. మొదటి వాయిదా మొత్తం 1959 మే నెల నుంచి ప్రారంభమౌతుంది: ప్రతి నెల 15వ తేదీన లేక 15వ తేదీ సమీపంలో ఆ మొత్తం విడుదల చేస్తారు.

2. 1959 ఫిబ్రవరి తొండవ అర్థ భాగంలో కేంద్ర మంత్రిత్వ శాఖలనుంచి ముఖ్యాంశాలు గ్రాంటుల అంతిమ మంజూరు లభించగానే, మిగిలిన మొత్తాలను అకౌంటెంటు జనరల్ విడుదల చేస్తారు. ఇంకా మిగిలి వున్న మొత్తాన్ని ఆయన రాష్ట్రాలకు నగదు రూపంలో జమ కడతారు.

3. కార్య నిర్వహణకు యిచ్చే ఈ అడ్వాన్సులకు వడ్డీ వుండదు. అయితే ఎవరకు వాటిని ఋణాలుగా మార్చిన నపుడూ, లేక సంవత్సరం ఆఖరుకు మిగిలి వున్న అడ్వాన్సులు 1958 అక్టోబరు 1వ తేదీన ఆ రాష్ట్రాలకు యిచ్చినట్లుగా పరిగణించి వాటికి తగిన వడ్డీ నిర్ణయిస్తారు.

ఇంధనాలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

గురువారం, 10-9-1959

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్, ఆం. ప్ర.		
సన్న బియ్యము	70-0-0	78-0-0
దొడ్డు బియ్యము	61-0-0	62-8-0
అక్కులు ,,	64-10-0	66-10-0
19 నెం. బి॥	62-0-0	65-0-0
తెల్ల జొన్నలు	46-0-0	48-7-0
చట్టి ,,	40-0-0	40-8-0
పసుపు	88-0-0	90-0-0
కందులు	54-0-0	60-0-0
ఎర్ర కందులు చి॥	47-0-0	—
పెసలు	48-15-0	48-11-0
మినుములు	47-2-0	48-9-0
శనగలు	40-0-0	42-0-0
ఉలవలు	33-7-0	33-8-0
తెల్లము	60-0-0	68-0-0
మిర్చి	230-0-0	260-0-0
కొత్త ,,	293-0-0	312-0-0
చింతపండు	132-0-0	172-0-0
ఉల్లిగడ్డ	17-0-0	24-0-0
,, కొ॥	6-12-0	—
గోధుమలు	85-0-0	90-0-0
ఎర్ర గోధుమలు	70-8-0	71-0-0
మక్కగోధుమలు	74-0-0	75-0-0
కుసుమలు	48-0-0	52-0-0
నువ్వులు	94-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥	60-0-0	66-0-0
ఇలాతిపలుకు పె॥	95-0-0	96-0-0
ఆముదాలు	61-0-0	61-8-0
పత్తిగింజలు	36-0-0	42-0-0
నూన	17-12-0	—
కందిపప్పు పె॥	88-0-0	91-0-0
కందిపప్పు చి॥	75-0-0	80-0-0
మినప పప్పు	71-0-0	74-0-0
పెసర పప్పు	60-0-0	65-0-0
శనగ పప్పు	46-0-0	53-0-0
సిరిశనగ పప్పు	57-0-0	73-8-0
లంకపప్పు	54-0-0	60-0-0
ధనియాలు	106-14-0	150-0-0
ఇలాతికాయ	66-0-0	—

దెబ్బడ భూమయ్య నారాయణ

ఫోన్: నెం. 5260

తేజాపు బంగారం		121-25
కిసాన్ మార్క్	బి॥	121-50
వెండి తు॥	100కి	203-00
వెండి తు॥	1కి	2-05
నవరసు		80-00

ఆకాశవాణి

శనివారం, సెప్టెంబర్ 12, 1959

హైదరాబాద్ [ఎ]

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 7-15 దత్తాడ పాండురంగరాజు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8-30 పిల్లల కార్యక్రమం, కొత్త గజం బద్ద: నాటిక.

మ॥ 12-30 సినీ గీతి (రికార్డులు) 1-30పి. పావని: లలిత్ సంగీత్ 2-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు.

సా॥ 6-15 నగరవాణి, రాగద్వేషాలు: సీరియల్ నాటిక (మొదటి భాగం) 7-30 అస్పృశ్యతా నివారణ: ఆంధ్రలో ఉద్యమాభివృద్ధి (ప్రసంగం) 7-40 నాటిక (ఉర్దూ) 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 ఈత కళ: ఎస్. ఎం. జిలానీతో ఇంటర్‌వ్యూ 8-15 వి. వి. పాటన్ కర్ (స్టూ. వి.) 8-30 రేడియో వాల్జావాహిని 8-40 విరామ సంగీతం (రికార్డులు) 8-45 సుగమ సంగీత్ (స్టూ. వి.) 9-30 పన్నాలాల్ ఘోష్: వేణువు.

బి

30.88 మీ (9720 కిలోసై)

మ॥ 2-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-15 ఫిల్మ్ పాట (రికార్డులు) 7-40 లలిత్ సంగీత్ (స్టూ. వి.) 9-15 హాస్య కల్లరి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 7-15 దత్తాడ పాండురంగరాజు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ.

మ॥ 1-00 వనితా వాణి, ఎమ్. సీతమ్మ: ప్రసంగం 1-30 లలిత్ సంగీత్ (స్టూ. వి.) 2-00 గానసుధ (రికార్డులు) 2-20 పిల్లల కార్యక్రమం, కుంటివాని కథ: నాటిక.

సా॥ 6-15 ఫిల్మ్ పాట (రికార్డులు) 7-30 అస్పృశ్యతా నివారణ, ఎమ్. రాజేశ్వరరావు: ప్రసంగం 7-40 ఫిల్మ్ సంగీతం (రికార్డులు) 8-00 డి. పాండురంగ రాజు: వయొలిన్ 8-30 రేడియో వాల్జా వాహిని 8-40 సుగమ సంగీత్ (రికార్డులు) 9-15 తంత్రీనగర చరువు: హాస్యనాటిక, రచన: బింజమూరి శివరామారావు 9-30 పన్నాలాల్ ఘోష్: వేణువు.

ఇల్లెందు పట్టణ పురపాలక సంఘం

ఇల్లెందు, సెప్టెంబర్ 3

ఈ నెల 2 వ తేదీ సాయంత్రం పురపాలక సంఘ సమావేశం సంఘ కార్యాలయంలో చైర్మన్ శ్రీ వస్తారి లక్ష్మీనరసింహంగారి అధ్యక్షతన జరిగినది. ఆనాటి సాధారణ సమావేశంలో చేయబడిన చర్చలనంతర తీర్మానములు కార్యాలయ ప్రింటింగ్ నిమిత్తం ఖర్చు చేయగా మిగిలిన 700 రూపాయలను వీధి దీపములు ఏర్పాటు చేయటానికి వినియోగించాలని నిర్ణయించారు. పురపాలక గృహాల నిర్మాణానికి ఆమోదం తెల్పారు.

నీటి బకాయి ఇచ్చుటకు ఉత్తరువులు

సింగరేణి కాలరీస్ పొగుగని ప్రాంతానికి సింధు దరువునుండి నీరు సరఫరా అవుతున్న వ్యవహారాలను ప్రభుత్వం పరిశీలన జరిపి పురపాలక సంఘమునకు కాలరీ కంపెనీవారు డిసెంబర్, 58 నాటికి 40వేల పైచిలుకు యివ్వవలయు నని తీర్పు యిచ్చారు. తీర్పు ఉత్తరువులు ప్రభుత్వం సింగరేణి కాలరీస్ కంపెనీ కార్యదర్శికి పంపించారు.

అంతరిక్షంలో సోవియట్ రాకెట్

ఎనిమిది మాసాలకు పైగా పరిభ్రమణం

మాస్కో, సెప్టెంబర్ 9

నేటికి ఎనిమిది మాసాలక్రితం సోవియట్ దేశంలో రోదసీ రాకెట్ వదిలి పెట్టబడింది. అది సూర్యునికి ఉపగ్రహమైనది. ఈ రాకెట్ సూర్యునిచుట్టూ తిరగడానికి 450 రోజులు పడుతుంది. అందులో యిప్పుడు సగం పూర్తయింది అని "ఇజ్వెస్టియా" పత్రిక ఒక వ్యాసములో ప్రకటించింది. సోవియట్ రాకెట్ దగ్గర సమీపంలో ప్రవేశించిన తరువాత 50 కోట్ల కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేసి సూర్యునికి దూరంగా వున్నది. అంటే అది తన కక్ష్యలో సూర్యునికి అత్యంత దూరంలో 197 మిలియన్ 20 లక్షల కిలోమీటర్ల దూరంలో వున్నది. అది యిప్పుడు సెకండుకు 23.9 కిలోమీటర్ల వేగాన పరిభ్రమిస్తూంది.

ఈ రాకెట్ అయిదేళ్ళలో భూమికి కొంతవరకు దగ్గరగా వస్తుంది. ముఖ్యంగా 1975,2028,2044 జనవరిలో మరీ సమీపంగా వస్తుంది. 16ఏళ్ళలో యీ రాకెట్ భూమికి సమీపంగా 3 రోజులు ఆలస్యంగానూ, 69 ఏళ్ళలో 3 రోజులు ముందుగానూ, 85 ఏళ్ళలో మళ్లీ మూడు రోజులు ఆలస్యంగానూ వస్తుంది; అప్పుడైనా రాకెట్ కూ భూమికీమధ్య అనేక లక్షల కిలోమీటర్ల దూర ముంటుంది.

ఆసమయంలో, ఆకాశంలో ఒకచిన్న నక్షత్రంవలె ఎగిరే సోవియట్ రాకెట్‌ను వైజ్ఞానిక పరికరాల సాయంతో ఫొటో తీయవచ్చునే మో. (టాస్).

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9

తిరువాన్కూర్-కొచ్చిన్ మోటారు వాహనాల చట్టం సవరణ బిల్లును లోక్ సభ నేడు ఆమోదించినది.

రాజధాని వార్తలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్సు అండ్ కామర్స్ కళాశాల సంస్కృత విద్యార్థి సంఘానికి సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారీ ప్రారంభోత్సవం చేసారు.

* * *

జపాన్ చేతి పనుల ప్రతినిధి వర్గం గత్యులు మంగళ వారంనాడు రాజధాని చేరుకొన్నారు. ఢిల్లీలోని జపాన్ రాయబార కార్యాలయం అగ్రిగ సలహాదారు, అఖిల భారత చేతి పనుల బోర్డు అధ్యక్షుడు ప్రతినిధివర్గం సభ్యులు 11వ తేదీన ప్రతినిధి వర్గం మద్రాసు బయలుదేరి వెడతారు.

ఉత్తర వియత్నాం ప్రధానితో భారత ప్రతినిధి చర్చ

హాంకాంగ్, సెప్టెంబర్ 9

హాంకాంగ్‌లోని ఇండియా రాయబార ఉద్యోగి శ్రీ ఎస్. ఎస్. మెహెన్ నేడు వియత్నామ్ ఉత్తర వియత్నాం ప్రధాన మంత్రి శ్రీ హోచిమిన్ తదితరులతో సమావేశమైనారు.

లావోస్‌లో పరిస్థితి మరియు విదేశీ వ్యవహారం కారుణ్యం నిర్వహణ చర్యలను తీసుకోవాలని ఉత్తర వియత్నాం ప్రధాని భారతప్రతినిధి కోరినట్లు తెలుస్తున్నది.

ది ప్రాగా టూరిస్ట్ కాంట్రాక్టర్స్ లిమిటెడ్

కవాడిగూడ, సికింద్రాబాద్

ఖాళీ ఉక్కు డ్రమ్ముల అమ్మకం

45 గాలన్ల కెపాసిటీగల 298 ఖాళీ ఉక్కు డ్రమ్ములను కొనడానికి సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. "ఎక్కడ ఎలా ఉన్నవి అలాగే" మొత్తం లాటు అంతా కొనే విధంగా టెండర్లు పంపాలి. టెండరరు కోరుకున్నట్లు విడివిడి ప్రమాణాలలో అమ్మబడవు.

డ్రమ్ములను కొనదలచిన వారు కార్యాలయం పని చేసే ఏరోజునైనా మధ్యాహ్నం 3-5 గంటల మధ్య వాటిని చూసుకొన వచ్చును. టెండర్లను, బయానా మొత్తంగా రు. 300/- డిపాజిట్‌తో సీలు చేసిన కవరులో ఉంచి దానిపై "టెండర్ ఫర్ పర్చేజ్ ఆఫ్ ఎమ్టీ డ్రమ్స్" అని వ్రాసి, జనరల్ మేనేజర్‌కు, 1959 సెప్టెంబర్ 25 వ తేదీ లోపున అందునట్లు పంపవలెను.

ప్రభుత్వ వేలం అమ్మకం

హైదరాబాద్ రూర్బు తాలూకా తహసీల్దారు మరియు అసిస్టెంట్ కస్టోడియన్ ఉత్తర్వుల ప్రకారం, శ్రీమతి [illegible] ఇండస్ట్రియల్ ట్రస్ట్ ఫండ్‌కు, ఇవాక్యూ ప్రాపర్టీ కస్టోడియన్‌కు చెల్లించవలసిన బకాయిని వసూలు చేయడానికై హైదరాబాద్ రూర్బు తాలూకాలో హైదరాబాద్ నగరం నుంచి ఆరుమైళ్ళ ఆరు ఫర్లాంగుల దూరంలో ఉప్పల్ భోనగిరి మెయిన్ రోడ్‌ను చూస్తూ ఆమెకు చెంది ఉన్న 35 ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమి గల ఉమ్మడి ఆస్తి, 1959 అక్టోబరు 10వ తేదీ శనివారం నాడు ఉదయం 11గంటలకు ఆ స్థలం వద్ద బహిరంగ వేలంలో అమ్మబడును. ఈ స్థలంలో ఇల్లు, బావులు, మామిడి చెట్లు, తాడిచెట్లు (సర్వే నెం. 61.63.64) ఉన్నాయి. ఈ భూమి సరిహద్దు మీదుగానే ఎలక్ట్రిక్ లైను, నీటి గొట్టాలు ఉన్నాయి. వలయు వారు వేలంలో పాడవచ్చును. ఇతర వివరాలకు, స్థలాన్ని చూడడానికి క్రింది చిరునామాతో సంప్రదించండి:

కైలాస్ సర్వీసెస్

గవర్నమెంట్ ఆక్షనర్స్, 5-5-280, నాంపల్లి, ఎక్ మీనార్ మసీదువద్ద, హైదరాబాద్.

4వ దిగ్విజయ సంయుక్త వారం!

ముకుల్ పిక్చర్స్ వారి

బాజీగర్

నిరూపరాయ్, జైరాజ్, తివారీ, హెలెన్, షమ్మీ, సుందర్, మజ్నూ

దర్శకత్వం నానాభాయ్ భట్ — సంగీతం చిత్రగుప్త

అశోక్-హైదరాబాద్ — మనోహర్-సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30.

(Trupix) — జగత్ పిక్చర్స్ రిలీజ్ —

10 వ దిగ్విజయ సంయుక్త వారం!

రాజ్యం పిక్చర్స్ వారి

కృష్ణ లీలలు

నటనటులు: రంగారావు, రేలంగి, గుమ్మడి, లక్ష్మీరాజ్యం, సంధ్య, సూర్యకాంతం, రీటా, బేబీ ఉమ.

ప్యాలెస్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — రామా వరంగల్

(Trupix) — ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30 — జగత్ పిక్చర్స్ రిలీజ్ —



ఫ్రీ స్టైల్ రెజిలింగ్ (కుస్తీ)

హైదరాబాద్‌లో ఆఖరి కార్యక్రమం

తప్పక చూడండి



దారా సింగ్ (భారతదేశపు ఛాంపియన్) — పోటీ — కింగ్ కాంగ్ (రోజుకి 7 కోళ్లు, 36 కోడిగ్రుడ్లు, 15 సేర్ల అన్నం తినే ఓరియంట్ ఛాంపియన్)

సూపర్ మేన్ (ముసుగు మనిషి) — పోటీ — మెహర్ దీన్ (ఇస్లాం వారు)

పెట్రీకు మ

ఐసెన్ హోవర్ ఇండియా పర్యటన వదంతులపై వైట్ హౌస్ ఖండన

వాషింగ్టన్, సెప్టెంబర్ 9

ఇండియా, జపాన్, ఫిలిప్పైన్స్ దేశాలలో పర్యటించాలని ఇష్టపడ్డ ఐసెన్ హోవర్ అనుకోవటం లేదని వైట్ హౌస్ నేడు ప్రకటించినది.

ఇండియా వెళ్లే విషయమై ఐసెన్ హోవర్ సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించ లేదని వైట్ హౌస్ ప్రతినిధి శ్రీ జేమ్స్ హేగర్టీ అన్నారు.

సోవియట్ పర్యటనానంతరం ఇండియా వెళ్లాలని ఐసెన్ హోవర్ తీవ్రంగా యోచిస్తున్నట్టు పత్రికలతో వచ్చిన వార్తపై ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో మంచి నీటి బావులు

రెండు లక్షలు మంజూరు

హైదరాబాద్, సెప్టెంబర్ 9

మంచి నీటి బావుల సబ్సిడీ పథకం క్రింద అదనంగా ఈ యేడాది బ్లాక్ ప్రాంతాలకు చెందిన ఇతర ప్రాంతాల నిమిత్తమై రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయలు కేటాయించినది. ఇంత వరకు అమలులో ఉన్న పథకం ప్రకారం సగం ఖర్చు స్థానికులు భరించగా మిగతా సహాయాన్ని మాత్రమే ప్రభుత్వం సబ్సిడీగా ఇచ్చేది. కాని ఇక నుంచి వెనుకబడిన ప్రాంతాలలో నిజంగా ఆర్థత గలిగిన చోట్ల జిల్లా కలెక్టర్లు సబ్సిడీని నాల్గింట మూడు వంతుల వరకు పెంచ వచ్చును.

ప్రత్యేక తెలంగాణా నినాదం

(1వ పేజీ తరువాయి)

కటకటంటే ఎంతో తీవ్రగతిని అమలు జరుపబడ్డాయి.

"ఆంధ్ర ప్రదేశానికి ఏది సర్వోత్తమం అని తోస్తుందో అది చేస్తాను నేను" అని అన్నారు ముఖ్య మంత్రి. రాయలసీమ నుంచి కూడా ఇటువంటి ఫిర్యాదులను వింటున్నాను. ఆంధ్ర ప్రదేశ్ అవతరించి తర్వాత అక్కడ పదిమైళ్ల ఎలక్ట్రిక్ లైన్ కూడా వేయని మాట నిజమే. రాయలసీమ తీర్థును స్థాపించాలని కూడా వారు కోరుతున్నారు. సర్కార్ ప్రాంతాల నుంచి కూడా ఇటువంటి విజ్ఞప్తులు వినవస్తున్నాయి. తెలంగాణా అభివృద్ధి కోసం ఇతర ప్రాంతాలను వెనక్కి నెట్టటం జరుగుతోందని కొందరు ఫిర్యాదు చేస్తున్నారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి ఏది సర్వోత్తమం అని తోస్తుందో ఆ ప్రకారం చేస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

అందుకోసమే పోచంపాడు ప్రాజెక్టును త్వరితగతిని నిర్మించాలని ఉవ్విళ్లూరుతున్నాను; ఎరువుల ఫ్యాక్టరీ కూడా తెలంగాణా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించే నిమిత్తం ఎప్పటికప్పుడు బోలెడంత డబ్బు ఖర్చు పెడుతున్నాం. తెలంగాణా ప్రాంతాన్ని సాధ్యమైనంత త్వరలో ఒక హేతుబద్ధమైన అభివృద్ధి స్థాయిలోకి తీసుకురావటానికి ఆంధ్ర రెవెన్యూల నుంచి కూడా, డబ్బు ఖర్చు పెడతానని ముఖ్యమంత్రి అన్నారు.

లక్నో, సెప్టెంబర్ 9

లక్నో సెషన్స్ జడ్జి హరిదాస్ ముంధ్రాపై జారీచేసినవారంటును వచ్చే 14 వ తేదీ వరకు నిలుపుదల చేసారు.

పోచంపాడు ప్రాజెక్టు

(1వ పేజీ తరువాయి)

అది ఏనాడైనా చాలామంచి ఫలితాలు ఇచ్చి తెలంగాణా ప్రాంతానికి సిరిసంపదలను ప్రసాదిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టును (మొదటి దశ) ద్వితీయ ప్రణాళికలోనే చేర్చాలన్న విషయం పై అభివృద్ధి మండలి వారితో వివరంగా చర్చలు జరిపానని, ఈ సంవత్సరాంతం నాటికి లాంఛనంగా వారినుంచి అంగీకారం రావచ్చునని ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. అది వచ్చినట్లైయితే తెలంగాణా ప్రాంతం వారికి నిజంగా అది నూతన సంవత్సర కానుక.

ప్రాజెక్టు నిర్మాణానికయే ఖర్చు నంతనీ రాష్ట్రం నుంచే సమకూర్చుకుంటామనీ, కేంద్రంపైన ఆదనంగా ఎటువంటి భారంగాని వేయమనీ ప్లానింగ్ కమిషన్ వారికి హామీ ఇచ్చానని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఆర్. టి. సి. సిబ్బంది

(1 వ పేజీ తరువాయి)

తున్నారు.) కనీస వేతనం 60 రూపాయలు ఇవ్వటానికి అంగీకరించారని సంఘ ప్రధాన కార్యదర్శి విలేఖరులకు చెప్పారు. సెమిస్కిల్డ్ ఉద్యోగులకు కనీసవేతనం రు. 62.50, స్కిల్డ్ ఉద్యోగులకు రు. 67. ఇతర స్కేళ్లలోని ఉద్యోగులందరికీ అడ్-హాక్ గా 6 రూపాయల పెంచింపు లభిస్తుంది. రెండేళ్ళ తర్వాత ఉద్యోగుల వేతనాల స్కేళ్ళను సవరించ టానికి కూడా కార్పొరేషన్ అంగీకరించినది.

ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించటానికి, గ్రాట్యుటీ చెల్లింపు విషయంలో, కరువు భత్యంలో సగం మొత్తాన్ని బేసిక్ వేతనంలో చేర్చాలన్న కోర్కెను సానుభూతితో పరిశీలించటానికి కూడా కార్పొరేషన్ అంగీకరించినదని ఆయన అన్నారు.

బస్సు రూట్ల జాతీయకరణ అనంతరం ప్రైవేట్ రంగం నుంచి తీసుకోబడిన ఉద్యోగులకు సర్వీసును బట్టి వెయిటేజి ఇవ్వటానికి కూడా కార్పొరేషన్ అంగీకరించినది. దళవారీ కార్యక్రమంపై క్వార్టర్ల నిర్మాణానికి పూనుకోవటానికి కూడా కార్పొరేషన్ అంగీకరించినది.

ప్రధాని వివరణ

(1 వ పేజీ తరువాయి)

[illegible] కాదని ప్రధాని అన్నారు. [illegible] గీటు దాటితే సామ్రాజ్యవాదం, దాని కిటుపైపు సామ్రాజ్యవాదం కాదు అని ఖండితంగా నిర్ణయించ గలమా అని ఆయన ప్రశ్నించారు.

అంతకు ముందు చర్చ సందర్భంలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ [illegible] ఎ. అహమద్ ఈ సరిహద్దు వివాదాలను శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని, దురాక్రమణకు, యుద్ధానికి తలపడరాదని కోరారు. మాక్ మోహన్ రేఖ అనేక స్థలాలతో సచ్చితంగా నిర్ణయింపబడ లేదని—అందుకే వివాదానికి కారణం అవుతున్నదని ఆయన అభిప్రాయం—ఆయన అన్నారు. కాని దాని విషయంలో కాని, చైనా అతిక్రమణ చర్యల విషయంలో కాని మన పార్టీ పై ఖరి ఏమిటో కాంగ్రెస్, పి. ఎస్. పి. సభ్యులు ఎన్నిసార్లు కోరినప్పటికీ స్పష్టీకరించ లేదు.

చర్చను లేవదీసిన డాక్టర్ పి. ఎస్. కుంజ్రూ ఈ విషయాలను ఇంతకు ముందే సభకు తెలియ జేయనందుకు ప్రధాని నెహ్రూను విమర్శించారు. చైనా చర్యలవల్ల భారత విదేశాంగ విధానానికి తీవ్ర ఆఘాతం కలిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ శ్రీ కుంజ్రూ వాదాన్ని ఖండించారు. భారత దేశపు చట్టబద్ధ విధానంలో మార్పేమీ ఉండదని, ప్రభుత్వం దానిని మార్చబోదని అన్నారు.

దీవాన్ చమన్ లాల్, ప్రధాని నెహ్రూ కంటే గొప్ప హితుడు ఇంకొకడు లేడని చైనా గుర్తించాలన్నారు.

శ్రీ పి. ఎస్. సర్దూ (కాం.) చైనా ప్రధాని సూచనను భారత దేశం అంగీకరించ జాలదన్నారు. పి. ఎస్. పి. నాయకుడు శ్రీ గంగాచరణ్ రాజు మాక్ మోహన్ రేఖ విషయంలో రాజీ ఆస్కారమే లేదన్నారు.

చైనీస్ పత్రికలలో దుష్ప్రచారం

పెకింగ్, సెప్టెంబర్ 10

భారత-చైనా సరిహద్దుపై ఇటీవల జరిగిన ఘర్షణల గురించి నేడు తొలిసారిగా చైనా పత్రికలు వార్తలను ప్రచురించాయి. ఈ ఘర్షణలు చైనాకు వ్యతిరేకంగా భారత దేశం ప్రారంభించిన కొత్త ఉద్యమమని పత్రికలు వ్రాసినవి.

ఈ విషయంపై ఇంతవరకు పూర్తిగా మౌనం వహించిఉన్న చైనీస్ పత్రికలన్నీ కూడా నేడు ప్రధాని నెహ్రూకు, చైనీస్ ప్రధాని పంపినలేఖ పూర్తి పాఠాన్ని వరుసగా శీర్షికలతో మొదటి పేజీలో ప్రచురించినవి. మొదటి పేజీలో మూడింట రెండు వంతులు ఆ లేఖే ఆక్రమించినది.

లోపలి పేజీలలో కూడా సరిహద్దు వివాదానికి సంబంధించి అనేక వార్తలు ప్రచురించినవి.

చైనీస్ ప్రధాని లేఖప్రకారమే చైనాపై భారత దేశంలో లెక్కలేనన్ని నిందారోపణలు చేయబడుతున్నాయంటూ కమ్యూనిస్టు పార్టీ పత్రిక పీపుల్స్ డెయిలీ మరోవార్త ప్రచురించినది.

చైనాకు భారత ప్రభుత్వం లేఖ

భారత దేశానికి చెందిన పెద్ద భూఖండాలను చైనీస్ ప్రాంతాలుగా చిత్రించిన పటాలను ఇంకా ప్రకటించటం, భారత దేశంపట్ల స్నేహ విరుద్ధ భావానికి నిదర్శనమనీ, సరిహద్దు రక్షణకు ప్రమాదకరమనీ ఇండియా ప్రభుత్వం ఒక లేఖలో చైనా ప్రభుత్వానికి తెలియజేసినది.

భారత ప్రభుత్వం లేఖలో ఘాటైన పదజాలం ప్రయోగించబడినది. పెకింగ్ లోని భారత రాయబారి లేఖను చైనీస్ ప్రభుత్వానికి అందజేసారు.

మాక్ మోహన్ రేఖ విషయంలో భారత ప్రభుత్వం దృఢమైన ఖరిని అవలంబిస్తున్నదని లేఖలో స్పష్టం చేయబడినది.

టిబెట్, భారత దేశాల మధ్య భూటాన్ నుంచి బర్మా వరకు మాక్ మోహన్ సరిహద్దు రేఖ ఉన్నది.

అంతర్జాతీయ సరిహద్దుగా భౌగోళిక చిహ్నాలకు, మాక్ మోహన్ రేఖకు సంబంధించివైనా స్వల్ప విభేదాలు ఉంటే వాటిని, సవరించుకొనే విషయమై చర్చలకు ఇండియా సంసిద్ధంగా ఉన్నదని లేఖలో పేర్కొన్నారు.

భారత దేశానికి చెందిన పెద్ద భూభాగాలు ఇంకా చైనా దేశపటాలలో చిత్రీకరించ బడుతూండటం శోచనీయమని భారత ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసినది. పది సంవత్సరాలబట్టి ఈ పొరపాటును సరిదిద్దటానికి వీలు దొరక్కపోవటం విచిత్రంగా ఉన్నదని ఇండియా పేర్కొన్నది.

భారత ప్రభుత్వం తాజా లేఖ, ఖంజమానే, లాంగ్జూ, హోటి ప్రాంతాలకు సంబంధించి చైనా వ్రాసిన లేఖలను నేడు రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి సమర్పించారు.

ఖంజమానే ప్రాంతంలోకి భారత సైనికులు చొచ్చుకొని రాలేదనీ, నిజానికి అది తమ భూభాగమేనని భారత ప్రభుత్వం తెలియజేసినది.

లాంగ్జూ తమదేననీ, మిగతా యాన్ లో అది భాగమనీ చైనా పేర్కొన్న అంశాలను భారత ప్రభుత్వం ఖండించినది.

లాంగ్జూను చైనీస్ సైనికులు ఆక్రమించి, భారతీయ సైనికులు కనిపించని సమయంలో భారత విమానాలు వెతకటానికి వెళ్లాయనీ, అదైనా అంతర్జాతీయ సరిహద్దును భారత విమానాలు అతిక్రమించలేదనీ భారత ప్రభుత్వం చైనా ఆరోపణలకు సమాధానం ఇచ్చినది. తప్పిపోయిన సైనికుల కోసం విమానాలు ఆ ప్రాంతంలో ఆహార పదార్థాలను జారవిడిచాయని భారత ప్రభుత్వం లేఖలో వివరించినది.

భారత సైనికులే ముందుగా కాల్పులు జరిపారన్న ఆరోపణలను భారత ప్రభుత్వం ఖండించినది.

నగరంలో నేడు

వినోబా జయంతి: ఉదయం 6-30 గంటలకు సుల్తాన్ బజార్ ఖాదీ భాండార్ నుంచి ప్రభాత ఫేరీ; తిలక్ హాలులో ఉదయం 8-30 గంటలకు చరఖా యజ్ఞం; సాయంత్రం 4-30 గంటలకు సూత్ర యజ్ఞం; 5-30 గంటలకు గవర్నర్ అధ్యక్షతన బహిరంగ సభ. స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారు ప్రసంగిస్తారు.

నేడు మ॥ 12-15 కు గొప్ప విడుదల!

ఏ దిల్లీకూడా ఎన్ని [illegible] ఉపజాలదు...

ప్రతి [illegible] చూచి [illegible] చిత్రం

గోయల్ టి. కార్పొరేషన్ వారి

చిరాగ్ కహాఁ రోష్ని కహాఁ

తారాగణం: మీనాకుమారి, రాజేంద్రకుమార్, మీనూముంతాజ్, హనీ ఇరానీ, సుందర్.

దర్శకత్వం: దేవేంద్రగోయల్ — సంగీతం: రవి

దిల్ షాద్ - హైదరాబాద్ — మినర్వా - సికింద్రాబాద్

నేడు, రేపు, ఎల్లుండి 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30 — ఆటల సమయాలు: 3-15, 6-15, 9-30

లిబర్టీ - నాందేడ్

(Nima) — దిల్ షాద్ (ప్ర) లిమిటెడ్ రిలీజ్ —

నేడు మధ్యాహ్నం 2-15 గంటలకు మ్యాటినీతో బ్రహ్మాండమైన విడుదల!

"దొంగల్లో దొర" వంటి ఉత్తమ చిత్రాన్ని సమర్పించిన నిర్మాతలనుంచి వినోదాన్ని ప్రసాదించే మరొక చిత్రం

చందమామ ఫిల్మ్స్ వారి

సిపాయి కూతురు

నటీనటులు: జమున, సూర్యకళ, విజయలక్ష్మి, నాగయ్య, బాలకృష్ణ, పేకేటి, వంగర, కొత్తనటుడు సత్యనారాయణ, పెంపుడు కుక్క (రుఖాన్సీ), గుర్రం (కళ్యాణి)

దర్శకత్వం: పి. చంగయ్య — సంగీతం: ఎమ్. ఎస్. రాజు

దీపక్ మహల్ - హైదరాబాద్ — చిత్ర టాకీస్ - సికిందరాబాద్ — లక్ష్మి - [illegible]

(Nima) — ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30 — [illegible] రిలీజ్

నేడు మధ్యాహ్నం 2-30 గంటలకు మ్యాటినీతో బ్రహ్మాండమైన విడుదల

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దురంతర పరిపాలనను అంతమొందించి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధింప చేయడానికి ధైర్య సాహసాలతో పోరాటం సల్పిన ఒక ఆంధ్ర వీరుని మరపురాని చరిత్ర—

ఆంధ్రప్రదేశ్ అంతటా విజయ యాత్ర సాగిస్తున్న చిత్రరాజం

పద్మిని పిక్చర్స్ వారి

వీర పాండ్య కట్టబ్రహ్మన

గేవాకలర్ తెలుగు చిత్రం

: నటీనటులు :

* శివాజీ గణేశన్ * పద్మిని గణేశన్ * ఎం. నరసిమ్మ * పద్మిని * రాగిణి ఇత్యాదులు

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు — సంగీతం: వెంకటాచారి

కమల్ - హైదరాబాద్ — అజంతా - సికిందరాబాద్ — తర్వాత చిత్రం: రామా - వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

(Trupix) — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ —

ప్రకటన

ఆయుర్వేదంలో రెఫ్రెషర్ కోర్సులో ప్రవేశానికై దరఖాస్తులు స్వీకరించటానికి 15-9-1959 తేదీ చివరి రోజనీ, ఆ తరువాత వచ్చు దరఖాస్తులు అంగీకరింపబడవని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ నుంచి ఇట్టి దరఖాస్తు ఫారములను ఇదివరకే పొందిన అభ్యర్థులకు ఇందు మూలముగా తెలియ జేయబడుతున్నది.

(సం) సి. కె. దివాకరన్

ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, హైద్రాబాద్.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.